నవతెలంగాణ

వరంగల్

1

శుక్రవారం నవంబర్ 22, 2024 www.navatelangana.com

నల్లబెల్లిలో.. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు.

ముఖ్య అతిథిగా హాజరైన

మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



నవతెలంగాణ-సంగెం

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా సంగెం మండలంలోని పలు గ్రామాలతో పాటు నల్లబెల్లిలో మెపా జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా మెపా తెలంగాణ (మెపా) ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రం ,దేశం, ప్రపంచం అంతా విస్తరించి ఉన్న ముదిరాజ్‌లు ఈ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయంతం చేయడం సంతోషమని అని, ఇప్పుడిపుడే ముదిరాజ్‌లలో ఐక్యత వస్తుందని, జాతి ఐక్యత ను చాటే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మెపా రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ జిల్లా, సంగెం మండలంలోని నల్లబెల్లి గ్రామ ముదిరాజ్‌ల ఐక్యత పలు గ్రామ ముదిరాజ్‌లకు నిదర్శనమన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి, గ్రామ సొసైటీ అధ్యక్షులు నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ మా గ్రామానికి మెపా కమిటీ విచ్చేయడం సంతోషకరమని, రానున్న కాలంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరిస్తామని మెపా హామీ ఇవ్వడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, కూతురు రాజు ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, తాళ్ళ రవీందర్ ముదిరాజ్, పిట్టల రమేష్, దండు చిరంజీవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, నల్లబెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నీరటి రాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సారంగం ముదిరాజ్, పెద్దమ్మతల్లి గుడి నిర్మాణ కమిటీ నీరటీ పెద్ద సంపత్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, సమ్మయ్య ముదిరాజ్, సూర్యనారాయణ ముదిరాజ్, బాబు ముదిరాజ్, దామరాజు ముదిరాజ్ రంజిత్, అవినాష్ ముదిరాజ్, ఎడ ఎల్లయ్య ముదిరాజ్, వరుణ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

సార్వత్రిక ఇమ్యునైజేషన్‌పై శిక్షణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు వరంగల్ అధ్యక్షతన వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు సవరించిన సార్వత్రిక ఇమ్యూనైజేషన్‌పై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబ శివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమ్యూ నైజేషన్‌లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్ , డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిల్వల కోసం ఉపయోగించే ఈ- విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ఎలానో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేశారని తెలిపారు. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి, డాక్టర్ అతుల్, డాక్టర్ జోత్స్న, డేవిడ్లు ఈసవరించిన రోటిన్ ఇమ్యూనైజేషన్‌పైన పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈకొత్త విధానం త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్‌సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి, డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్స్న, డేవిడ్ వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు డీఎలను మంజూరు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

యూటీఎఫ్ ఖిలా వరంగల్ మండల మహాసభను గురువారం శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక



మహాసభ అనంతరం ఖిలా వరంగల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షునిగా రామరాజు, ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు ఉపాధ్యక్షులుగా డి.తిరుపతి, కళ్యాణి కోశాధికారిగా తిరుపతి, కార్యదర్శులుగా వీరభద్రం, అనురాధ, రాజు, జయలక్ష్మి, రమణారెడ్డి, సంధ్య, రేఖ, ఆడిటర్‌గా వెంకట రమణలను ఎన్నుకున్నారు.

శాస్త్రీయ దక్పథంపై అవగాహన పెంపొందించుకోవాలి

ప్రముఖ విద్యావేత్త గందు లింగయ్య

జేవీవీ ఆధ్వర్యంలో చెకిముఖి పోటీలు



నవతెలంగాణ -నర్సంపేట

సమాజాన్ని చైతన్యవంతులుగా చేయడానికి శాస్త్రీయ ధృక్పథంపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రముఖ విద్యావేత్త గందు లింగయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు టి.రమేష్ కుమార్ అధ్యక్షత వహించగా గందు లింగయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సమాజంలో శాస్త్రీయ ధృక్పథం శాస్త్ర ప్రచారం పెంపొందించడం బాధ్యతగా భావించి అవిరల కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక అభినందనీయమన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్ లో ప్రావీణ్యతను పెంచడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి పరిశీలనా శక్తిని రేకెత్తించడానికి ఈ చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నించే తత్వం ద్వారా కొత్త విషయాలను తెలుసుకుంటూ సమగ్రంగా అధ్యయనం చేసి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం వంటి గొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదిగి దేశానికి సేవ చేసి భారతదేశాన్ని అగ్రభాగాన నిలబెట్టాలని ఉద్బోధించారు. ఈకార్యక్రమంలో 30 పాఠశాలల నుండి 90 విద్యార్థులు చక్‌ముఖి సైన్ సంబరాలలో పాల్గొన్నారు. తొలుత టెక్నికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ప్రశ్న పత్రాలను ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్, జిల్లా చెకుముకి కన్వీనర్ ఎండీ.రాయబోస్, జేవీవీ నర్సంపేట అధ్యక్షులు పెరుమాండ్ల కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నర్సంపేట కన్వీనర్ బి.నవీన్ కుమార్‌లు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జి.గణేష్ ఉమామహేశ్వర్‌రావు, బుచ్చి రాములు, గోపాల్ రావు, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజేష్, నందగోపాల్, మురళీ, తదితర పాఠశాలల గైడ్ టీచర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ -నర్సంపేట



ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డివిజన్, వివిధ మండలాల్లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ అధ్యక్షులు శానబోయిన రాజకుమార్ నేతృత్వంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వెంకటాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు తాళ నరసయ్య, కార్యదర్శి పెసరు గంగాధర్ , డైరెక్టర్లు చెక్క భూషణం, కీసరి కుమారస్వామి, ఈర్ల రమేష్, సారా రమేష్, చెక్క దేవేందర్, పెద్దలు ముత్యాల సాంబమూర్తి, నైనబోయిన రవి, పెసరు సంజీవ, ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలి..

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుంది..

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-సంగెం



ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహాన్ని, మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల బంధంతో కలిసి ఆయన వసతి గృహాన్ని కలియ తిరిగి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అందుకు మహిళల భాగస్వామ్యం అవసరమన్నారు. సంగెం, గీసుకొండ మండలాలకు ఒకటి, ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధంబాబును ఆడిగిన వెంటనే ఆశాఖా సీఈఓ సీతతో పాటు వారి టీంను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత వీహబ్ సీఈఓ సీత పళచోళ్ల మాట్లాడుతూ మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాల పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ రవీందర్, డీఈ జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు, నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేష్, జగన్నాథచారి, నరహరి, నరసింహనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు



జస్టిస్ చంద్ర కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ రంగంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ పంటలు పండిస్తున్న రైతంగానికి గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. గురువారం నగరంలోని అబ్బనికుంట రైతు భవన్ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయన్నారు. రైతు పంటను ప్రభుత్వం కొనుగోలు చేయనందున రైతులు వ్యాపారులకు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడంతో అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలే రైతు పంటను కొనుగోలు చేసి వ్యాపారులకు అమ్మాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమానికి మరో అతిథిగా హాజరైన ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఇన్సూరెన్స్ పాలసీలు లేవని కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. పరిశ్రమల పేరుతో రైతుల భూములను లాక్కోవడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు, రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, కుసుంబ బాబూరావు, సోమ రామ్మూర్తి, హంసల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. !



బోనస్ పేరుతో కాంగ్రెస్ బోగస్ మాటలు

పది రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయని వైనం

కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి చూడని నాయకులు

రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ

విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి మాత్రమే నోచుకున్నాయని, ఇంతవరకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదని, కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి మాత్రమే పరిమితమయ్యాయని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈసందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధరావుపేట, మంగళారిపేటలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మ బలికిన నాయకులు, రైతుల వైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవన్నారు. కాంగ్రెస్ హామీలన్నీ బూటకపు హామీలని, గత పది రోజులుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రస్తుతానికి సైతం ధాన్యం కొనుగోలు చేపట్టలేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మొదలు ప్రస్తుతం వరకు అధికార పార్టీ నాయకులు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి చూసిన దాఖలు లేవని మండిపడ్డారు. గత ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని, రైతుబంధుతో సహా ధాన్యం కొనుగోలు విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను గుర్తించకుండా అన్యాయం చేస్తుందని వాపోయారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రైతులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని, తిరుగుబాటుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కాస ప్రవీణ్ కుమార్, లావుడ్య రమేష్, వల్లెపు సోమయ్య, భూక్య పద్మావతి వెంకన్న, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, పార్టీ నాయకులు వేల్పుల లింగయ్య, తొట్ల వెంకన్న, నాగార్జునరెడ్డి, మురళి, కర్రె కృష్ణారెడ్డి, గుగులోతు బాలు నాయక్, రామ్మూర్తి, పసునూరి వెంకటేశ్వర్లు, ఫైండ్ల యాదగిరి, గొంది నరసయ్య, మక్క వెంకన్న, మోతీలాల్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

మేర కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

డెడికేషన్ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్రంలో బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచి చట్టసభల్లో, రాబోయే ఎన్నికల్లో అమలు చేయాలని, మేర కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, మేరు సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్ మేరు కోరారు. బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావును ఉమ్మడి వరంగల్ జిల్లా మేరు సంఘం తరఫున కలిసి మేర కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, మేరు సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్ మేరు మాట్లాడుతూ మేర కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, ప్రభుత్వం కులగణన చేయు సందర్భంలో మేర జనాభాను సరిగా లెక్కించాలని, మేర కులస్తుల కుల వృత్తి అయిన టైలరింగ్ వృత్తిని కాపాడాలన్నారు. ప్రభుత్వం వివిధ శాఖలలో కుట్టించే యూనిఫామ్ టెండర్లను మేరు సంఘం ద్వారా మేర కులస్తులకు ఇవ్వాలని, మేర కులవృత్తి అయిన టైలర్ పని చేసుకుంటూ జీవిస్తున్న వారికి కంటి సమస్యలు వస్తున్నందున 50 ఏళ్లు నిండిన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మేర కులస్తులకు టెక్స్‌టైల్ పార్కులలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేరు కులస్తులకు కుట్టుమిషన్లను ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేయాలన్నారు. బీసీ కులస్తుల జనాభా దామాషా ప్రకారం రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికలలో రిజర్వేషన్ లను గతంలో ఉన్న దానికన్నా పెంచి ఇవ్వాలని, చట్ట సభల్లో బీసీలకు అవకాశాలు కల్పించాలని, మొత్తంగా బీసీలకు 50 శాతానికి పైగా రిజర్వేషన్ లను అన్ని ఎన్నికలల్లో కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా మేర సంఘం అధ్యక్షులు తాళ్ల దయానంద్ మేరు, భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి రవీందర్, గట్ల రాజయ్య, వరంగల్ జిల్లా మేర సంఘం ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నే రవీందర్, వోడపల్లి వీరన్న, రాపర్తి శ్రీధర్, వోడపల్లి సాగర్, రామగిరి సతీష్ పాల్గొన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్

నవతెలంగాణ-రాయపర్తి



ఈ నెల 27, 28 తేదీల్లో కరీంనగర్ నుంచి వేములవాడ వరకు నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మహా పాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కష్ట నష్టాలకు ఓర్చి కేసుల పాలై ఆర్థికంగాను మానసికంగాను నష్టపోయిన ఉద్యమ కారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బాధపడ్డారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు జ్యోతిరెడ్డిల పిలుపుమేరకు పాదయాత్రకు తెలంగాణ ఉద్యమకారులు, నిరుద్యోగులు, యువకులు, మేధావులు తరలిరావాలని కోరారు.

ఉద్యమకారుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కర్ర రవీందర్ రెడ్డి కుమారుడు కరుణాకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. తదుపరి తెలంగాణ ఉద్యమకారుడు పోలినేని శ్యాంసుందర్‌రావు ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క, జిల్లా ఉపాధ్యక్షుడు సుదగాని వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, రాయపర్తి మండల అధ్యక్షుడు శ్యాంసుందర్, నెక్కొండ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మండల నాయకులు నాగండ్ల భాస్కర్, మహ్మద్ గుంశా వాలి , ఉడుగుల వెంకన్న, మహ్మద్ నయీం, మందాటి సుదర్శన్ రెడ్డి, రావుల భాస్కర్‌రావు, రాజిరెడ్డి, మంద యాకన్న, మునవత్ సేవీలాల్, లక్ష్మీన్, శ్రీను, అబ్బోజు రామ్మోహన్‌చారి, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల మహా పాదయాత్రకు తరలి రావాలి

జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్

వర్ధన్నపేటలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనకు ఉద్యమకారులంతా ఎంతో కృషి చేశారని ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఉద్యమకారుల మహా పాదయాత్ర వాల్ పోస్టర్ ఉద్యమం కారుల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం చేసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాలమేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి కంకణబద్ధులై కరీంనగర్ నుండి వేములవాడ రాజన్న సన్నిధికి ఉద్యమకారుల మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ తెలిపారు. ఈనెల 27, 28తేదీలలో మహాపాదయత్ర జరుగుతున్నట్లు ఈ పాద యాత్రకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిలువేరు రమేష్, మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎండి అన్వర్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, పర్వతగిరి మండల అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు, .రాజు, లక్ష్మణ్, శ్రీధర్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు, కార్యదర్శి గోక రాజు, ఐత ప్రవీణ్ కుమార్, బొజ్జ ప్రభాకర్, తోటకూరి శ్రీధర్, జడ సతీష్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, మాడిశెట్టి లక్ష్మణ్, గద్దం అశోక్, మార్త సారంగపాణి, భిక్షపతి,కేదారి, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గద్దం సంతోష్, ఆనందం, ఆరెల్లి నాగార్జున, కోమాండ్ల వెంకటరెడ్డి, విలాసారపు వెంకట్, ఖాసీం,బచ్చల సాయన్న, షబ్బీర్,కంజర్ల మహేశ్, వన్నాల శ్రీనివాస్,రాయపర్తి మండల అధ్యక్షులు ఎలగందుల శ్యాం సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు సుగాని వెంకటేశ్వర్లు, నెక్కొండ అధ్యక్షుడు సంపత్ రెడ్డిలతోపాటు వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, మండలాలకు చెందిన ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే ను సమర్ధవంతంగా పూర్తి చేయాలి: ఎంపీడీవో

నవతెలంగాణ-పర్వతగిరి



కుల గణన సమగ్ర సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలో మూడెత్తుల తండా, టి. సోమారం, గోరు గుట్ట తండా గ్రామాలలో జరుగుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, వ సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో సర్వే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. సర్వే ఫామ్‌లో ఉన్న అన్ని కాలంలను నింపాలని సూచించారు, ఎన్యూమరేటర్లు అందరూ నిర్దేశించిన సమయంలో వారికి కేటాయించిన ఇళ్లను సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఈసీ రాజు, ఎన్యూమరేటర్, సుభాషిణి, కారోబార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

సమగ్రంగా కుల గణన చేసి 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ కాడ బోయిన లింగయ్య అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసి ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. చేతివృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో బహిరంగ విచారణ సందర్భంగా డెడికేట్ కమిటీ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 129 పైన బిసి తరగతులు ఉన్నాయని నేటికి ఈ తరగతుల్లో అత్యధికశాతం సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పోటీకి తట్టుకునే విధంగా ఆధునిక పద్ధతులు అవలంభించడానికి తగిన ఆర్థిక సహాయం చేసి సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. బీసీలలో ఉన్నటు సంచార జాతులు, ఎంబీసీల్లో సాంఘిక, ఆర్థిక, వెనుకబాటుతనం విపరీతంగాఉందని వీరిపై దాడులు, దౌర్జన్యాలు, కులవివక్ష, మహిళపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. వీరికి ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్త్యాలపల్లి, చౌటుపర్తి, రాయపర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన సన్న వడ్లకు రైతులకు రూ.500లు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, సీసీ కుమారస్వామి, రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కార్యదర్శి మలహల్ రావ్, నాయకులు పర్లం మల్లారెడ్డి, ఐకెపి మహిళా సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల రమేష్, పోటు రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్‌లో రాష్ట్ర డెడికేట్ బీసీ కమీషన్ చైర్మన్ భూసారపు శ్రీనివాసరావు ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వేల్పుల రమేష్, ఓటు రాజకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెల పెంపకం వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, రోజురోజుకు వత్తిలో ఇబ్బందులు పెరుగుతున్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి సాకుతో ఏడాదిపాటు కాలయాపన చేసి, మూడేండ్ల క్రితం కట్టిన 80 వేల మంది డిడిల డబ్బులు వాపస్ఇచ్చింది. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగా నష్టపోయారు. మరోవైపు సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుంది. రోజు రోజుకు గొర్ల కాపరులపై భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నప్పటికి ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందటంలేదని వారు స్పష్టంచేశారు.ఎలాగైనా ఈ కమీషన్ ద్వారా సమస్యలు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

శాస్త్రీయ ఫలాలు సామాన్యుడి దరిచేరాలి



నవతెలంగాణ-వేలేరు

శాస్త్రీయ ఫలాలు సామాన్యుడు దరిచేరినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ప్రొఫెసర్ కె.రవికుమార్ అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలల్లో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబురాల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి చెకుముకి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఎంపీడీవో ఆర్.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు సహపాఠ్యాంశాలపట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని ఎదగాలని ఆమె ఉద్బోధించారు. ఎంఈఓ చంద్రమౌళి మాట్లాడుతూ మూఢనమ్మకాలు మూఢవిశ్వాసాలకి భారిన పడి జీవితం దుర్భరం చేసుకోవద్దని ఆయన కోరారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఆర్‌జెసి ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా ఎస్సై సురేష్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కే.మహేందర్, జెవివి జిల్లా కార్యదర్శి దయాకర్, మండల అధ్యక్షులు కార్యదర్శి రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని గుండ్లసాగర్ గ్రామానికి చెందిన బాలిక ఇటీవల అదృశ్యమైన కేసు విషయంలో తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం కు చెందిన భైరగోని శ్రీధర్ గౌడ్ ను అరెస్ట్ చేసి ఫోక్సో కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఏ.సురేష్ తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

- పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ



నవతెలంగాణ-నడికూడ

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ పదవ తరగతిలో విద్యార్థులందరు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ కణ్ణం నారాయణ అన్నారు. మండలంలోని నడికుడ ఉన్నత అలాగే ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక అవసరాలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. దాతల సహాయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఐదవతరగతి విద్యార్థి సఫియాను స్థానిక తహసీల్దారు నాగరాజు దత్తత తీసుకున్న విషయాన్ని తెలుసుకొని తహసిల్దార్‌ను ఆర్డీఓ అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జీ.నాగరాజు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైనటువంటి లైబ్రరీ, ల్యాబ్‌కు సంబంధించిన సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఎంఈవో కే హనుమంతరావు, పీఎస్ హెచ్ఎం.కపారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జయ, శివ చేతన్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, తిరుపతి, సుభాని, శివకుమార్, శారద, జ్యోత్స్న, రాజు, కుమారస్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పరకాల టౌన్

పరకాల పట్టణ కేంద్రానికి చెందిన దుబాసి మెంటయ్య బుధవారం సాయంత్రం మృతి చెందగా గురువారం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల మృతి చెందిన కోడెల బొందయ్య, ఒంటేరు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు మడికొండ సంపత్ ,పంచగిరి జయ, ఏకురాజు, ఉపాధ్యక్షుడు శ్రావణ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, మాజీ సర్పంచ్‌లు బొచ్చు చందర్ ,ఆముదాల పెల్లి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పసుల విజయ, మడికొండ శ్రీను, బొచ్చు భాస్కర్, బొచ్చు జితేందర్, గోనాథ్ పాల్గొన్నారు.

ఎన్ఐటి, హెచ్‌సి రోబోటిక్స్ మధ్య కుదిరిన ఎంఓయూ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్‌లోని ఎన్ఐటిలో స్థాపించబడిన 'డ్రోన్స్, అటానమస్ వెహికల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కింద సహకార పరిశోధన కోసం వరంగల్ ఎన్ఐటి, హైదరాబాద్ హెచ్‌సి రోబోటిక్స్ మధ్య ఒక ఎంఓయూ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఎన్ఐటి వరంగల్, హెచ్‌సి రోబోటిక్స్ స్వదేశీ ఇంటెలిజెంట్ డ్రోన్‌నిఘా వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధికి సంబంధించిన వివిధ ఉమ్మడి ప్రాజెక్టులపై కలిసి పనిచేస్తాయి. అలాగే హెచ్‌సి రోబోటిక్స్ విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తుంది పోలీస్ డిపార్ట్‌మెంట్ ఉపయోగం కోసం డ్రోన్ ఆధారిత స్వయంప్రతిపత్త నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం ఈ సహకారం ఒక ప్రధానలక్ష్యం. ఎన్ఐటి, వరంగల్, పిహెచ్ఎన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, పూణే మధ్య మరొక మెమోరాండం మార్పిడి కుదిరింది. ఈ ఒప్పందం సమయంలో ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుద్ధి,హెచ్‌సి రోబోటిక్స్ నుండి డాక్టర్ రాధాకిషోర్, డాక్టర్ దిలీప్, సచిన్ బడోల్, డీన్స్ ప్రొఫెసర్ రతీష్ కుమార్, ప్రొఫెసర్‌లు వేణువినోద్, శ్రీనివాసాచార్య, ఎస్.శ్రీనివాసరావు, ఎల్.ఆంజనేయులు,పి.శ్రీహరిరావు, ఎం.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంపొందించేందుకు అంకితంకావాలి





- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పోలీసులుశాంతి భద్రతలను పరిరక్షిస్తూ, పోలీస్ కీర్తిప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. 9నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్‌ను గురువారం మడికొండలోని సిటీపోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా హజరై ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం విధినిర్వహణలో ఎలాంటి వివక్ష చూపమని, తమసేవలతో దేశ ప్రతిష్టలను పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ కానిస్టేబుళ్ల చేత సిటిసి ప్రిన్సిపాల్ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది పోలీసులు మాత్రమేనని, నేడు శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్ల నేటి నుండి పోలీస్‌శాఖలో పూర్తిబాధ్యత లు చేపట్టేందుకు సిద్ధమయ్యారని. ముఖ్యంగా శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అలాగే ప్రజలహక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహ రించాల్సి ఉంటుందని. అలాగే క్రమశిక్షణ అనేది ప్రతి పోలీస్ అధికారికి ముఖ్యమని అది గుర్తించుకోవాలని, శిక్షణ సమయంలో అనుసరించిన క్రమశిక్షణను రాబోయేరోజుల్లో కూడా అనుసరించాలని, అనునిత్యం విధినిర్వహణలో ఎదురయ్యే పనివత్తిడితోపాటు ప్రతికూల పరిస్థితుల్లో బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీ తో విధులు నిర్వహించే పోలీసులకు సమాజంలో గౌరవ మర్యాదలు పెరగడంతోపాటు, అధికారుల గుర్తింపు వుంటుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి నైపుణ్యంతో పనిచేయాలనుకున్నవారికి పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయని నూతన పరిజ్ఞానంపై మరింత పట్టుసాధించడంతో పాటు, కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలుచేస్తూ తెలంగా రాష్ట్ర పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసురావాలని,పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల అంకితభావంతో సేవలు అందిస్తూ వత్తిపరజీవితంలో ఉన్నతస్థాయికి చేరాలని సిపి ట్రైనీ కానిస్టేబుళ్లకు తెలిపారు.

అంతకు ముందు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ట్రైనీ కానిస్టేబుళ్లకు గత ఫబ్రవరి మాసంలో ప్రారంభమైన తొమ్మిది నెలల పోలీస్‌శిక్షణ సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వవికాసం, లాఅండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, పోలీస్ చట్టాలు, దర్యాప్తు, ఫోరెన్సిక్‌సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ఇ అవుట్ డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్‌లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్‌క్రాఫ్ట్,ట్రాఫిక్, ఫస్ట్‌ఎయిడ్, పోలీస్ అప్లికేషన్ల వినియోగం మొదల్కెన అంశాల్లో ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణలో ప్రతిభ కనబరిచిన నాగరాజు,రవి, శశిధర్ గౌడ్‌లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా జ్ఞాపిలను అందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, వైస్‌ప్రిన్స్‌పాల్ రమణబాబు, ఎసిపిలు తిరుమల్, సురేంద్ర, అనంతయ్య, ఆర్.ఐ ఉదయ్‌భాస్కర్, శ్రీనివాస్,శ్రీధర్, స్పర్జన్‌రాజ్, ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, కిషన్,సుధాకర్ రెడ్డి తో పాటు ఎస్ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇన్‌డోర్,అవుట్‌డోర్ సిబ్బందితోపాటు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తాం



- డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-సుబేదారి

బీసీసంఘాల అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఇతర కులసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు బహిరంగ విచారణ నిర్వహించారు. చైర్మన్, కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులు అభ్యర్థనలను స్వీకరించారు. వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు తమ కులాలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని, రిజర్వేషన్ శాతంపెంపుతో రాజకీయాల్లో పోటీచేసే అవకాశం తమ కులాలకు దక్కుతుందని, విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాల్లో తమకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని రిజర్వేషన్‌శాతాన్ని పెంచినట్లయితే తమకులాలకు సరైనన్యాయం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం తమ కులాలకు రిజర్వేషన్, ప్రభుత్వ అవకాశాలు కల్పించే విధంగా కమిషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేవిధంగా కృషిచేయాలని కమీషన్ కు విన్నవించారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఈ బహిరంగ విచారణ లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 105 వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర కులసంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించినట్లు చెప్పారు. ఈ బహిరంగ విచారణ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, బీసి సంక్షేమ శాఖ డీడీ రమేష్, బీసీ సంక్షేమ శాఖ హనుమకొండ డీడీ జి.రాంరెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామజిల్లాల బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, నరసింహాస్వామి, రవీందర్ రెడ్డి, శైలజ, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-దామెర

ప్రతి ఇల్లు పరిశ్రమ కావాలని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మహిళా ఆర్థిక సారికాతకు కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారము మండలంలోని ల్యాదెళ్లలో గల ప్రభుత్వ భవనాలను విహాబ్ ఫౌండేషన్ సీఈవో సీతా పల్లెచోళ్ల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ మహిళలుఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబం అభివృద్ధి చెందడమే కాక సామాజిక అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కతనిశ్చయంతో ఉన్నారని అన్నారు.

మహిళా సంఘాలు తమ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయడానికి, వ్యాపార అభివృద్ధికి సంబంధించిన ప్రొడక్ట్, డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఫండింగ్ లాంటి వివిధ సౌకర్యాలను కల్పించడానికి త్వరలో పరకాల లో ప్రాజెక్టును ప్రారంభిం చబోతున్నామని అన్నారు. ప్రాజెక్టు ప్రా రం భ మ య్యా క మహిళా సంఘ సభ్యులకు అవసరమైన వ్యాపార అభివృద్ధికి సంబంధించిన సౌకర్యాలు సదుపాయాలు దొరుకుతాయని వాటిని అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. వీహబ్ ఫౌండేషన్ సీఈఓ సితా పల్లెచోళ్ళ మాట్లాడుతూ మహిళలు వ్యక్తిగతంగా సామూహికంగా వ్యాపారాలను స్థాపించి వాటిని అభివృద్ధి చేసుకునేందుకు కావలసిన మద్దతును విహబ్ ఫౌండేషన్ అందిస్తూ ఉన్నతికి తోడ్పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీహబ్ డైరెక్టర్ జావీద్ అక్తర్ షేక్, ఉష సబ్బా అసోసియేట్ డైరెక్టర్, గురు ప్రసన్న ప్రాజెక్ట్ మేనేజర్, సాయిరాం మచ్చ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, దుబాసి రాజేందర్, మార్కెట్ డైరెక్టర్ దామెర శంకర్, కిన్నెర కోటి,కిరణ్, తోట కుమార్ మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుకార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



- నవంబర్ 26న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ-నయీంనగర్

కేంద్రంలో మూడోసారి అధికారానికి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలుఅభిప్రాయపడ్డారు. హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్.రావు పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని ,నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిల పడుతుందన్నారు. మన జాతీయ వనరులు సంపదలను లూటీచేస్తుందని,నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వంద రోజులు లక్ష్యాన్ని నిర్దేశించుకుందని వారు విమర్శించారు. లేబర్ కోడ్లను నోటిఫై చేయడం, భారతీయ న్యాయ సంహిత 2023 (బిఎంఎస్) ను అమలు చేయడం నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా కార్పొరేట్ పెట్టుబడుదారుల బడా వ్యాపారస్తులకు ఆర్థికవేసులు బాట్లను కల్పించే చర్యలను వేగవంతం చేసిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మికవర్గం రైతాంగం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలని ,73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ విధానాలను నిరసిస్తూ నవంబర్ 21 నుండి 25వ తేదీ వరకు గ్రామాలు మండలాల్లో కరపత్ర ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 26న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూసీ జిల్లాఅధ్యక్షులు టి.ఉప్పలయ్య, ఏఐఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి ,యుటియుసి జిల్లా నాయకులు కే శివాజీ, నాయకులు బరుపట్ల మహేష్, మంద మల్లేశం, కారు ఉపేందర్‌లు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిసెంబర్ 3న కాజీపేట మండలం న్యూశాయంపేటలో జరుగు సీపీఐ(ఎం) పార్టీ కాజీపేట మండల మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. గురువారం న్యూ శాయంపేట ప్రాంతంలోని సూర్జిత్‌నగర్ కమిటీ హాల్‌లో మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన మండల మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుక్కయ్య మాట్లాడుతూ,ప్రజా పోరాటాల రథసారధి, పేదల పార్టీ అయినా సీపీఐ(ఎం) ఎర్రజెండా మహాసభలు జరుగుతుండడం సంతోషకరమని, చెమటచుక్క ఉన్నంతవరకు, కష్టజీవుల శ్రమను దోపిడీ చేస్తున్న ఈ దోపిడి వర్గం, పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటం లక్ష్యంగా నిరంతరం పోరాడడానికి ఎర్రజెండా, సీపీఐ(ఎం) అప్పటివరకు ఉంటుందన్నారు. పోరాటాల పార్టీ మహాసభలు న్యూశాయంపేటలో జరుగుతున్నందున శాయంపేట ప్రాంతంలోని పార్టీ నాయకులు, సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు, అన్ని వర్గాల ప్రజలకు వివరించి విస్తతంగా ప్రచారం నిర్వహించి, ప్రజల నుంచి హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు.

రాబోవుకాలంలో స్థానిక సమస్యలపై పోరాడటానికి సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మండల మహాసభ ఆహ్వాన సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా, కారు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా,, జంపాల రమేష్, కోశాధికారిగా, కలకోటి విమల, ఉపాధ్యక్షులుగా, వనమాల, మదన్, కురుకు రజిత, పిండి జజ్జాలు, కావట్టి కేతమ్మ, సహాయ కార్యదర్శులుగా కుంచాల రమణయ్య, సురేష్, గజవెల్లి మొగిలి, కమిటీ సభ్యులుగా,, మిడిదొడ్డి స్వరూప, కంచర్ల సరూప, చిగురు సరిత, భాషబోయిన సరిత, రజిత, జంపాల మురళి, భాగ్యలక్ష్మి, జజ్జాలు, కేతమ్మ గర్వందుల కోమల, రాజేశ్వరి, అన్నందాస్ పద్మ, 31 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో జంపాల రమేష్, రామంచ సారంగపాణి, మధు తదితరులు పాల్గొన్నారు.

కారోబార్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామ కారోబార్ పైతర ధనంజయ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న ఎంపీఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు గురువారం సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.23 వేల ఆర్థిక సహాయం అం దజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, నాగశ్రీ, శ్రీకాంత్, తిరుపతి, రాజారాం, సుమన్,రాజకుమార్, అజయ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర సర్వే నిర్వహించాలి



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా చేపట్టాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గురువారం తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీఎస్ఓ ప్రమోద్‌కుమార్ సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని, పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా ? అనిఅడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కారోబార్ పెంబర్తి రాజు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్ లో అధునాతన శస్త్ర చికిత్స



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మొట్టమొదటిసారిగా మన వరంగల్ లో మెడికల్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్స చేయడం జరిగింది. గురువారం హనుమకొండ హంటర్ రోడ్ లో మెడికవర్ హాస్పటల్లో డాక్టర్ అల్లాడి సజన్ కార్డియో తోరాసిక్ క్లర్ సర్జన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లికి చెందిన కాలింఖాన్ (53) మెడికల్ మెడికల్ హాస్పిటల్‌లో అధునాతన శస్త్ర చికిత్స చేయడం జరిగింది. వీడియో అసోసిటేడ్ తోరాసిపిక్ సర్జరీ అనేది చాతి ప్రత్యక్షంగా ఊపిరితిత్తులు ప్లూరాచాతి కుహరాన్ని కప్పిఉంచే పొరను ప్రభావితం చేసే వివిధ పరిస్థితులను నిర్ధారించడానికి చికిత్స చేయడానికి ఉపయోగించే అతి తక్కువ ఇన్వాసివ్ సర్జికల్‌టెక్నిక్. ఛాతిలో చిన్న కోతలు చేయడం పెద్దకోతలు, లేదా పక్క టెముకల వ్యాప్తి అవసరం లేకుండా శాస్త్ర చికిత్స విధానాలను నిర్వహించడానికి ప్రత్యేకమైన కెమెరా, పరికరాలను ఉపయోగించడం ఈ విధానం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వీటిలో నొప్పి తగ్గడం, తక్కువ ఆసుపత్రిలోఉండడం,వేగంగా కోలుకునే సమయాలు ఉన్నాయి. ఈ సమగ్ర గైడ్ వీడియో అసోసిటెడ్ తోరాసిపిక్ ప్రక్రియ లోతైన అన్వేషణను అందిస్తుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్, పూర్ణచంద్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, సెంటర్‌హెడ్ నమ్రత, మార్కెటింగ్ ఏజీఎం అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

టీజీఓ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ హనుమకొండ, వరంగల్‌జిల్లా శాఖల నూతన కార్యవర్గ సభ్యులను గురువారం హనుమకొండ ఐడిఓసి ప్రాంగణంలోని టీజీవో భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడుగా డి.మురళీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా రాజేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీజాక్ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, సహాఅధ్యక్షులు బి.శ్యామ్, ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎ.జగన్మోహన్‌రావు, కోశాధికారి ఎం.ఉపేందర్ రెడ్డి, దీపారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెండు జిల్లాల నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల అధికారులుగా ఉపేందర్‌రెడ్డి, ఈగ వెంకటేశ్వర్లు ,హనుమకొండ జిల్లాకు మురళీధర్ రెడ్డి, నాగ నారాయణ వరంగల్ జిల్లాకు వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీలను వారు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన రెండుజిల్లాల కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘలోపేతానికి అందరూ సభ్యులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బ్యాంకులను తనిఖీ చేసిన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ కమిషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంకు దోపిడీ నేపథ్యంలో కాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఎస్‌బీఐ, యూనియన్, కెనరా, కరూర్ వైశ్య మొదలగు అన్నిబ్యాంకుల మేనేజర్లను ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి, ఎస్సైలతో గురువారం కలసి భద్రత సూచనలు చేస్తూ భద్రత సూచనల్లో భాగంగా సీసీ కెమెరాలు, భద్రత సిబ్బంది, లాకొస్టం, అలారంలను తనిఖీ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం నవంబర్ 22, 2024

ఏపీజీవీ బ్యాంకులో డీఎస్పీ పరిశీలన



నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును గురువారం భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంక్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి పనిచేస్తున్నాయా లేవా అని మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు వెనుక భాగంలో ఉన్న డోర్ కిటికీలను పరిశీలించారు. బ్యాంక్ అధికారులు అలస్తత్వం వహించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకులోకి వచ్చేందుకు ఖాతాదారులకు ముందు భాగం నుండే రాకపోకలను కొనసాగించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, రేగొండ పోలీస్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో కవులకు సన్మానం



నవతెలంగాణ-ములుగు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో కవులు వినిపించిన కవితలకు ప్రేక్షకులు అలరించి ఆనంద డోలికల్లో మునిగితేలారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనంలో అల్లరించిన కవులకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు సన్మానం నిర్వహించారు. కవులను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కవులు దుర్గం సూరయ్య, సదానందం, కొండ్లె శ్రీనివాస్, చల్లగురుగుల రాజు వర్ధన్, ఇల్లందుల లెనిన్, కుమారస్వామి హమీద్ బైకని రాజు, కార్యదర్శి ఎం.అలివేలు,సీనియర్ అసిస్టెంట్ ఎస్. నిఖిల్, గ్రంధపాలకులు బి.సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

రైతులకు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని రూపురెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించి, కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు లకు అన్నివిధమైన సౌక ర్యాలు అందుబాటులో ఉండేలా



చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రాల ఇంచార్జీలదేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇంచార్జీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమశాతం 17వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘం లో ఆరబోసిన ధాన్యం రాసులను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, డిఎస్పీ సంపత్ రావు, రైతు సహకార సంగం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఏసీఎస్ సీఈఓ జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మటన్, చికెన్ సెంటర్లను తరలించాలి

అపరిశుభ్రమైన మాంసాన్ని విక్రయిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నాణ్యత ప్రమాణాలు పాటించని మటన్,చికెన్ సెంటర్ యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిష నర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లా



డుతూ.... భూపాలపల్లి పట్టణంలోని మటన్,చికెన్ సెంటర్లు పరిశుభ్రమైన మాంసాన్ని విక్రాయించడం లేదన్నారు. ముఖ్యంగా ఆరోగ్యవంతమైన మేకల,గొర్రెల మాంసాన్ని అందించాలని నాణ్యత ప్రమాణాల పాటించని షాప్‌లపై అధికారులతో తనిఖీ చేసాకే విక్రయాలు చేపట్టాలన్నారు. స్లానిటరీ హౌస్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మటన్,చికెన్ సెంటర్లు మెయిన్ రోడ్ కు ఉండటం వల్ల దుమ్ము ధూళి వాలిన మాంసాన్ని విక్రయిస్తున్నారు అని అన్నారు. ఉదయం ఐదు గంటలకు కోసిన మాంసాన్ని మధ్యాహ్నం రెండు గంటల వరకు దోమలు,ఈగలు వాలిన మాంసాన్ని విక్రయిస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని. ఏ ఒక్క షాపుకు గ్లాస్ గదులు, గోడ గదులు లేవని అన్నారు. చికెన్ మటన్ సెంటర్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్‌కు తక్షణమే తరలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాన్ని చేపడతామని ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు క్యాతారాజు సతీష్,నూకల చంద్ర మొగిలి, వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్, పీక రవి, లొకిని రమేష్, గోనెలా తిరుపతి, ఏకు రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

తహసీల్దార్ సత్యనారాయణస్వామి

గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పరకాల-భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారి ప్రక్కన 205,206 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ఇనుప సూచిక బోర్డును ఏర్పా టు చేశారు. ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన సూచిక బోర్డును రియాల్టర్లు రాత్రికి రాత్రి తీసి వేయడంతో తాసిల్దార్ సత్య



నారాయణ స్వామి ఇనుప రాడ్లతో బోర్డులు ఏర్పాటు చేసి పాతించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యనారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించినట్టయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసిన ఆర్మీ ఉద్యోగికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తామన్నారు. ప్రభుత్వ సూచిక బోర్డులు ఎవరైనా తొలగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో వరుస దొంగతనాలకు పాల్పడి ప్రజలకు, పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. 15 రోజుల్లో కేసును చేదించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని నాగ వీధిలోని పైల్వాన్ కుటుంబాల 6ఇళ్లలో రాత్రులు తాళాలు పగుల గొట్టి దొంగతనాలకు పాల్పడ్డాడు.



దీంతో భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు సూచనలతో చిట్యాల సిఐ మల్లేశ్, ఎస్సై రేఖ అశోక్ తమ సిబ్బందితో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తుండగా స్థానిక మార్కెట్ ఏరియాలో ఓ బాలుడు అనుమానస్పదంగా తిరుగుతుండగా ఆ బాలున్ని విచారించారు. దీంతో దొంగతనాలు చేసినట్లు అతడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడు తాళాలు వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుని 15రోజుల క్రితం ఎస్.కె చోటమియా అతని కొడుకులు ఎస్.కె.జానీ, ఎస్.కె మొయినొద్దీన్, ఇంట్లో తాళాలు పగలగొట్టి వెండి బంగారు ఆభరణాలు దొంగలించాడు. వారం రోజుల క్రితం ఎస్.కె. సలీం, ఎస్.కె. చంద్ పాషా, కనుకుంట్ల శైలజ, కనుకుంట్ల నరేశ్ ఇండ్లలో దొంగతనాలు చేసి తన మీద ఎలాంటి అనుమానం రాకుండా తన ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టుగా తన ఇంటి తలుపులు బీరువాలు పగలగొట్టి గ్రామస్తులను నమ్మించినట్లు తెలిపాడు. నిందితుని నుండి 5వేల నగదు, రూ.25తులాల వెండి ఆభరణాలు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఘనపూర్‌లో వరుస దొంగతనాలను చేస్తున్న మైనర్ బాలున్ని పట్టుకున్న చిట్యాల సీఐ మల్లేశ్, ఎస్సై అశోక్‌ను ఎస్పీ అభినందించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



దళారులను నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్దారం, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.ఎం కొత్తపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులెవరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో పని చేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మండలంలోని చికెన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పున: ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నాయకులు తోట సంతోష్, యూత్ నాయకులు తోట రంజిత్, మండల వ్యవసాయ అధికారి ఎం సతీష్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలనిభూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ నెల 19నుంచి వచ్చే నెల 7వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధాలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఓనపాకల కుమార్ కళాబృందం, సభ్యులు నిర్వహిస్తున్న కళాయాత్ర ప్రజలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి ప్రాముఖ్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన. కళాయాత్ర కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిట్ట చివరి పేదలకు అందించేందుకు ప్రజల ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మల ప్రవీణ్‌కుమార్, చిలుముల మధుబాబు, పులి రాధిక, జాడి సుమలత, సెగ్గం శిరీష, కాస స్వాతి, గడ్డం నాగమణి, చీకట్ల శంకర్ పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ చేపట్టాలి

సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి, ఆపరేటర్లకు దిశానిర్దేశం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు



ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా దాదాపుగా 100శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిఓ రహీం, ఈడిఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

23, 24న ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

ఈ నెల 23, 24తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. ee voters.eci.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు.

ఈ నెల 26 నుంచి 28 వరకు గిరిజన సెమినార్

గిరిజన అభ్యుదయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చందా లింగయ్య దొర

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజెన్సీలో గిరిజన సామస్యల పరిష్కరమే లక్ష్యంగా గిరిజన అభ్యుదయ సంఘం అద్వర్యంలో డిసెంబర్ 26,27,28 తేదీల్లో రెండు రాష్ట్రాల సెమినార్ నిర్వహిచనున్నట్లు గిరిజన అభ్యుదయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందలింగయ్య దొర పేర్కొన్నారు. గురువారం స్థానిక అటవీశాఖ అతిథి గృహంలో ఆదివాసీ జెఏసీ సమావేశంలో పాల్గొన్న ఆయన



మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం చట్టాల కోసం 1974లో ఏర్పాటైందన్నారు. గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ఏర్పాడ్డాయన్నారు. దాని ఫలితంగానే జీవో 3ద్వారా వేలాది మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ దొర, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్యే దొర, డివిజన్ నాయకులు మడి నాగ శంకర్, జిల్లా నాయకులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో పిసా గ్రామసభ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మోట్లగూడెం గ్రామపంచాయతీ ప్రాజెక్టు నగర్‌లో గురువారం పిసా గ్రామసభ కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఇక్కడి గిరిజనులు 1965 నుండి ప్రభుత్వ భూములను కాస్తు చేసుకుంటూ జీవనం కొనసా గిస్తున్నారు. ఇప్పటికినీ రైతుల వద్ద అప్పటి ప్రభు త్వం ఇచ్చిన పత్రాలు ఉన్నాయి అయినా అటవీ అధి కారులు తమ భూములంటూ పదేపదే ఇబ్బం దులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు అన్నారు. గతంలో వరదలకు మోటార్లు కొట్టుకు పోయాయని



ఆరోపించారు. గిరిజనులకు గిరిజన వికాస పథకం కింద బోర్లు వేయించి పైపులను సమకూర్చాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజనులు బాత్రూంలో టాయిలెట్స్ ఇతరత్రా గృహ నిర్మాణాలకు ఇసుకను సొంతంగా తరలించుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని, అడ్డుకునే పరిస్థితిలు కల్పించవద్దని అన్నారు. గ్రామాలను పూర్తిస్థాయిలో సిసి రహదారులను పూర్తిచసి డ్రైనేజీ సౌకర్యం కల్పిస్తూ గత వరదల్లో గహాలు కోల్పోయిన వారందరికీ సేఫ్టీ గా ఉండే ప్రాంతంలో ఇందిరమ్మ గహాలు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాహసిల్దార్ ఎస్ సజన్ కుమార్, ఆర్ఐ రాజేందర్, అడవి అధికారులు , పంచాయతీ స్పెషలాఫీసర్ ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే 'చెకుముకి'

ఎంఈఓ రేగ కేశవరావు

నవతెలంగాణ-తాడ్వాయి

పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ వెలికి తీసేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు తెలిపారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందిరానగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మండలస్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలు(పోటీలు) నిర్వహించారు. పాఠశాలల్లో చెకుముకి సైన్ సంబరాలు నిర్వహించారు.ఈ ప్రతిభ పరీక్షకు జడ్.పి.హెచ్.ఎస్ కాటాపూర్, ఇందిరానగర్, బీరెల్లి, నార్లాపూర్, ఏహెచ్‌ఎస్ తాడ్వాయి, మేడారం, కొడిశెల, ఊరట్టం,



కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యారు. ఇందులో మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఏహెచ్ఎస్) తాడ్వాయికి చెందిన విద్యార్థినీలు మండలస్థాయిలో మొదటి స్థానాన్ని చేరుకొని, జిల్లాస్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈవో రేగ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడానికి "చెకుముకి" పోటీలు దోహదపడతాయి అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలంటే చెకుముకి ప్రతిభా పరీక్షలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో మీరా జాస్మిన్, చైత్ర శ్రీ, అంజలి, శ్రీజ, శశి, నిహారిక, మమత రహిత శంకర్ శ్రీనివాస్ చంద్రమౌళి రహీం అశోక్ యుగంధర్ భుజంగరావు లక్ష్మయ్య విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన కేంద్ర సహాయ మంత్రి

నవతెలంగాణ-ములుగు

వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని గురువారం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియాకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పుష్పగచ్ఛం అందించి స్వాగతం పలికారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో పోలీస్‌ల గౌరవ వందనం కేంద్ర



మంత్రి స్వీకరించారు. కేంద్ర మంత్రి కి దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు కేంద్ర మంత్రికి పట్టు వస్త్రాలతో సత్కరించి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.రామప్ప దేవాలయ ప్రత్యేకత అయిన నీటిపై తేలియాడే ఇటుక గూర్చి, ఆలయ చరిత్ర, శిల్ప సంపద విశిష్టత గూర్చి ఆలయ గైడ్ కూలంకషంగా కేంద్ర మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్‌పి రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఉపాధ్యాయుడి ఆత్మహత్య

నవతెలంగాణ-వాజేడు

అప్పుల బాధతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వాజేడు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు మండలం కోయ విరాపురం గ్రామానికి చెందిన చాప బుచ్చయ్య పెద్ద గోల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వ హిస్తున్నాడు. అప్పుల బాధతో బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని అటవీ ప్రాంతలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే ఏటూరునాగారంనాగారం హాస్పిటల్‌కు



తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు.

వచ్చే నెల 22,23 తేదీల్లో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు

వట్టం ఉపేందర్ రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

డిసెంబర్ 22, 23తేదీల్లో ములుగు జిల్లా కేంద్రంలో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ తెలిపారు. గురువారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం పసర గ్రామంలో నీ శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అధ్యక్షత వహించారు, గడిచిన రెండేండ్ల కాలంలో జరిగిన



కార్యక్రమాలు, చేసిన పనుల వివరాలను వివరించారు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీని రద్దు చేయడం జరిగిందని, నూతన కమిటీ ఏర్పాటు చేసే వరకు కన్వీనర్‌గా శిడం జంగు దేవ్, కో కన్వీనర్‌గా యాప అశోక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఎస్టీలలో వర్గీకరణ కోసం కమిషన్ వేసే వరకు ఆదివాసీలు సమ్మక్క-సారక్క స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడీ వేంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య, కోశాధికారి పూనెం బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింత కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు వర్స శ్రీనివాస్, పునెం శ్రీను, ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వట్టం జనార్ధన్, చందా మహేష్, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు దుర్గారపు వీరభద్రం, చింత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు పెయింటింగ్ వేయించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ములుగు

రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి ప్రత్యేక నిధులు కేటాయించి పెయింటింగ్ వేయించాలని గురువారం దళిత సంఘ నా యకుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జన్ను రవి, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నదునూరు రమేష్ మాదిగ, ఓరుగంటి అనిల్,జన్ను దేవేందర్, వివిధ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన గువ్వా మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, సాధు దేవేందర్, మధు, రాకేష్ పాల్గొన్నారు.

జానపద నృత్య పోటీల్లో వావిలాల విద్యార్థుల ప్రతిభ

మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

జానపద నృత్యపోటీల్లో మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారని అన్నారు. అదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచారని, మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో డిసెంబర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థినులను అభినందించారు. జాతీయస్థాయిలో జరిగే జానపదనృత్య పోటీలకు వావిలాల విద్యార్థినిలు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఏ ఎం ఓ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కొనుకుంట్ల రాణి, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థినిలను అభినందించారు. జానపద నృత్యంతో పాటు క్రీడల్లో ప్రతిభను కనపరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

జీడికల్‌లో రథోత్సవం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని జీడికల్ పుణ్య క్షేత్రం శ్రీవీరాచల జిడికంటి రామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రథోత్సవం కార్యక్రమం అంగరంగవైభవంగా చేపట్టారు. శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను రథంపై పెట్టి ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధుల్లో తరలించారు. భక్తులు స్వామి వారి రథోత్సవం స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలే నర్సింహులు ఆలియాస్ మూర్తి,ఈఓలు వంశీ, కెకె.రాములు, ఎస్ ఐ శ్రవణ్‌కుమార్, డైరెక్టర్‌లు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కెనాల్ కాలువలో యువకుడు మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల చెరువు కెనాల్‌లో మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికుల సమాచారం మేరకు వెళ్లి బయటకు తీసి పరిశీలించగా మృతుడు పల్నాడుకు చెందిన పరకాల సాయిచరణ్ (30) స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతికి సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. వివరాలు తెలిస్తే జనగామ పోలీసులకు, 8712685202, 8712685259, 8712685260, 8712685032 నెంబర్‌లకు సమాచారం అందించాలని కోరారు.

బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు వినతి



నవతెలంగాణ-లింగాలఘణపురం

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్‌కు భూసాని వెంకటేశ్వరరావుకు బీసీసంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి వివిధ డిమాండ్‌ల తో కూడిన వినతిపత్రం అందజేశారు.

గీతా కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నవంబర్ 30న జిల్లా కేంద్రంలోని గాయత్రి పంక్షన్ హాలు వేదికగా కేజీకేఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కల్లుగీతా కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామసంఘం అధ్యక్షులు బూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరపత్రం విడుదల చేసిన అనంతరం రఘురాములు మాట్లాడారు. తెలంగాణ ఏర్పడి 10 సం.లు పూర్తి అవుతున్నా.. ప్రభుత్వాలు మారినా.. కల్లు గీతా కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరించలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, ఏడాది కావస్తున్నా సందర్భంగా ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిరక్షణ కోసం గీత కార్మికుల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు.

గీత కార్మికులందరికీ మోటర్ బైక్‌లు ఇవ్వాలని, గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్‌గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని, ప్రతీ గీత కార్మికుల కుటుంబానికి రూ.2లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని ఆయన అన్నారు. ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలని 20డిమాండ్లతో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్టు చిన్న కుమార్, బూరు మల్లేశం, కనుకటి బాలరాజు, వడ్లకొండ రమేష్, గట్టు సతీష్, బూరు శేఖర్, రంగు వెంకటేష్, నామాల రవి, గట్టు పెద్ద కుమార్, యాదగిరి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

60 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులు



నవతెలంగాణ-సుబేదారి

1963-66 సంవత్సరం బిఎస్సి ఎంపీసీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం హనంకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో డిగ్రీ పూర్తయి 60 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, సముద్రాల రామనరసింహాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తర్వాత జరిగిన ఈ కార్యక్రమం నభూతో నా భవిష్యత్తు అని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉండాలన్నారు. వారి జీవితం ఇక ముందు కూడా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో గడవాలని కోరుకున్నారు. ఏడాదిపాటు కార్యక్రమం విజయవంతం కోసం కృషిచేసిన ఎస్. మధుసూదన్‌రావు,కె.రాధాకిషన్‌రావు, టియం ప్రభాకర్‌ను మిత్రులు అభినందించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏ సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వేలేరు బస్టాండ్ సమీపంలో పోలీస్ సిబ్బంది బి.దేవరాజు, సిహెచ్.కుమారస్వామి గురువారం ఉదయం 5 గంటలకు గస్తీ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుకరవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి విచారించగా మండల కేంద్రానికి చెందిన కాయిత మహిపాల్ రెడ్డి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండడంతో ట్రాక్టర్ సీజ్‌చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేలేరులో వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-వేలేరు

వేలేరుకు చెందిన పత్తిపాక రవీందర్ (58) అనే వ్యక్తి అగుపించట్లేదని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఐ సురేష్ తెలిపారు. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాక రవీందర్ స్వరూప దంపతులు భీమండిలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో నెల రోజులు ఉంటామని వేలేరుకు రావడం జరిగింది. 20న ఇంట్లో ఆర్థికపరమైన అంశాలపై గొడవ జరిగింది. దానిని మనసులో పెట్టుకొని తన భర్త రవీందర్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లారు. రవీందర్ భార్య అయిన స్వరూప ఇరుగుపొరుగు వారి తో పాటు బంధువులను విచారించగా ఆచూకీ దొరకలేదు. గురువారం తన భర్త ఆచూకీ దొరకటం లేదని పోలీస్ స్టేషన్‌లో సరూప ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విమర్శలుమాని హామీలను అమలు చేయాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ-పాలకుర్తి

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై విమర్శలుమాని ఎన్నికల హామీలను అమలు చేయాలని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టిపెట్టాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండానే ప్రతిపక్షాలపై విమర్శలకు పాల్పడుతున్నారని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో దయాకర్‌రావు దృష్టి పెట్టాడని గుర్తు చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతు భరోసా నేటికీ అందలేదని అన్నారు. ఎర్రబెల్లిని విమర్శిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 6000 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉపాధ్యాయ అవకాశాలను కల్పించిన ఘనత దయాకర్‌రావు దేనిన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దొంతమల్ల గణేష్, పాము శ్రీనివాస్, జోగు గోపి, బానోతు మహేందర్, పుస్కూరి కళింగరావు, వీరమనేని హనుమంతరావు, లాకావత్ నాగరాజు, వంటల శ్రీనివాసరెడ్డి, కోలా సత్యనారాయణ, గాదెపాక శ్రీనివాస్, కమ్మగాని మధులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిషేధించి ప్రజలకు రక్షణ కల్పించాలి







- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహిళలు ఎక్సైజ్ జిల్లా కార్యాలయం ముట్టడి
- సిండికేట్‌గా మారి మద్యం ఏరులై పారిస్తున్న బెల్టు, లిక్కర్ మాఫియా
- స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ

నవతెలంగాణ-జనగామ

గ్రామాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని జనగామ జిల్లాలో మహిళలు కదం తొక్కారు. సీపీఐ (ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి గిర్నిగడ్డ మీదుగా ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయం వరకు మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. మద్యం మహమ్మారి, పెను భూతం వేషాధారణతో వినూత్నరూపంలో ర్యాలీ ముందుకు సాగింది. అనంతరం ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించిన మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో జనగామ-హుస్నాబాద్ రహదారిపై న మహిళలు బైటాయించి ఆందోళన చేశారు. జిల్లాలో బెల్టుషాపులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించి కూర్చున్నారు. రోడ్డుపై మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అహల్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ మాట్లాడారు.

ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులను నిషేధించి ప్రజలను రక్షిస్తానని హామీ ఇచ్చారని, కానీ దాన్ని అమలుచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్ట్‌షాపుల వల్ల రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా జనగామ జిల్లాలో బ్రాందీ, లిక్కర్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్‌షాపుల ద్వారా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులకు ఎంఆర్‌పీ ధర కన్నా ఎక్కువ ధరకు వైన్‌షాపుల ద్వారా విక్రయిస్తూ ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారన్నారని అన్నారు. ఈ బెల్ట్‌షాపుల వల్ల యువకులు, కార్మికులు, కష్టజీవులు, రైతులు, గ్రామీణ, పట్టణ, మధ్యతరగతి పేదలు మద్యానికి బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి కేసులపాలై పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.

బెల్టు, బ్రాందీషాపులను నిరోధించాల్సిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదన్నారు. ఫలితంగా మద్యం విక్రయాల్లో జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్టుగా ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయన్నారు. జాతీయ రహదారులపై చిన్నచిన్న డబ్బాలు పెట్టి 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంచుతున్నారని, దాంతో ఎన్‌హెచ్ హైవే 163 పై తరచూ ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ శాఖలను సమన్వయం చేస్తూ టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బెల్టుషాపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యువకులను, మహిళలను ఐక్యంచేసి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాగా, ఎక్సైజ్ జిల్లా కార్యాలయం ముందు సుమారు నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడారు. సూపరింటెండెంట్ స్పందించి డిసెంబర్ చివరివరకు జిల్లాలో ఉన్న బెల్ట్ షాపులను అరికడదామని హామీ ఇవ్వడంతో ఈ ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- టీఎంకేఎంకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మత్స్య కార్మికుల సమస్యల్ని పరిష్కరించి వారి అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం డివిజన్ కేంద్రంలోని రిజర్వాయర్‌కట్టపై మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు గోనెల యాదగిరి సంఘం జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కువ శాతంగా మత్స్యకారులు ఉన్నారని వారి సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. దేశఆర్థికవ్యవస్థలో మత్స్య సంపద ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. వారి అభివద్ధికి బడ్జెట్ కేటాయించి ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేరళ రాష్ట్రం తరహాలో కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. సొసైటీల కు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి మత్స్య సంపదను విస్తృతపరచాలని కోరారు.ఈ కార్పొరేట్ మాయాజాలంలో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, కాంట్రాక్టర్లు లాభ వ డ ుత ు న్నార ని అన్నారు. కాంట్రాక్టర్ వ్యవస్థను రద్దు చేసి జిల్లా కేంద్రాలతో పాటుగా, మండల కేంద్రాలలో అధునాతనమైన చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. చేపలకు మద్దతు ధర ప్రకటించాలని, 50ఏళ్లు దాటిన మత్స్యకారుడికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, దారిద్ర రేఖకు దిగువన ఉన్న మత్స్యకారులకు ప్రత్యేక రుణసౌకర్యం కల్పించి, ఇండ్లు లేని మత్స్యకారులకు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనునిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల కోసం మత్స్యకారులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోనెల వెంకన్న, సొసైటీ అధ్యక్షులు మునిగెల వెంకన్న, మునిగెల రాజు, మత్స్య కార్మిక సంఘం గ్రామఅధ్యక్షుడు గోనెల యాదగిరి, కార్యదర్శి గోనెల అనిల్, నీల శ్రీధర్, గోనెల ఎల్లయ్య, నీల సోములు, గోనెల ఉప్పలయ్య, చందు, రమేష్,కు మారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి పోటీలు







నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి పోటీలను నిర్వహించడం అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హెచ్ఎం పాయం శోభారాణి అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పోతుగంటి నర్సయ్యతో కలిసి తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యతోపాటు చెకు ముఖి పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెకుముకి పోటీలకు 20 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమన్నారు. చెకుముకి పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పి.రమేష్, శైలజ, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నీలకంఠం, అబ్జర్వర్ శ్రీహరి, ఉపాధ్యాయులు వీరమల్ల బాబయ్య, శ్రీనివాస్,తమ్మి మధు,మరియా జెతత, యాకయ్య, నరసింహమూర్తి, రవి, అన్నపూర్ణ, సోంమల్లు, తిరుమల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సమాజ పురోభివద్ధికి ఆటంకంగా మారిన మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి,డాక్టర్ సృజన అన్నారు.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బచ్చన్నపేట్ చెకుముకి మండల స్థాయి పోటీలు మండల కన్వీనర్ నరసింహా రావు అధ్యక్షత న జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈవో వెంకట్ రెడ్డి, డాక్టర్ సృజన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ,సైన్స్‌లో అభివృద్ధి సాధించాలని, మూఢ విశ్వాసాలు సమాజాన్ని ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయని జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు కూడా విశేషంగా కృషిచేస్తున్నాయని ,పిల్లల లో శాస్త్రీయ విజ్ఞాన పెంపు కోసం చెకుముకి లాంటి పరీక్షలు ఉపకరిస్తాయని ,నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అమలు చేయాలని ,విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల మక్కువ కలిగివుండాలని పిలుపునిచ్చారు.

జేవీవీ మండల కన్వీనర్ నరసింహా రావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి పరీక్షలను మండలంలోని 15 పాఠశాలల్లో నిర్వహించామని ,మండల స్థాయి పరీక్షలకుమండలంలోని 14 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరయ్యా రన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ , జనవిజ్ఞాన వేదికబాధ్యులు బాలరాజు, సుధీర్, ఉపాధ్యాయులు యాదగిరి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మండల స్థాయి చెఖుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో వాణి హై స్కూల్ విద్యార్థులు సాయివర్ధన్,ఉపేక్ష, ప్రకాష్ మొదటి స్థానములో నిలిచారు. వీరికి మండల విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్‌రెడ్డి, చెఖుముఖి టెస్ట్ నిర్వాహకులు బాలరాజు, నర్సింహారాములు, సుధీర్ గారి చేతులమీదుగా మెమొంటో ప్రధానం చేశారు. ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు, అలాగే వాణి హై స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత , ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

లింగాలఘనపురం :సమాజ పురోభివద్ధికి ఆటంకంగా మారిన మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కషి అభినందనీయమని ,ఎంపీడీవో జలందర్, ఎస్ఐ శ్రవణ్ కుమార్ అన్నారు .గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన లింగాల ఘణపూరం చెకుముకి మండల స్థాయి పోటీలు మండల కన్వీనర్ శ్రీనివాస చారి అధ్యక్షత న జరిగిన సమావేశానికి ముఖ్య అతిదులు గా హాజరైన ఎంపిడివో జలందర్ ,ఎస్ఐ శ్రవణ్‌కుమార్, జేవీవీ మండల కన్వీనర్ శ్రీనివాస చారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విష్ణుమూర్తి , చేకుముకి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్‌రావు, హెచ్ఎం విద్యారాణి, వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, ఖాసీం శివ ప్రసాద్ ,మహిపాల్ రెడ్డి ,శ్రీలత, జ్యోతి, సత్యనారాయణ, నాగరాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : పాఠశాలస్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ జి. కొమురయ్య అన్నారు. గురువారం మండలంలోని శివునిపల్లి ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ చిక్కుడు శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని 18పాఠశాలల నుండి విజేతలైన 60మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర జన విజ్ఞానవేదిక నాయకులు శ్రీనాథ్, సైన్స్ ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, శ్రీనివాస్, వెంకన్న, దాసు, రవీందర్, సునీత, మనోజ్ కుమార్, సుధ, ప్రసాద్‌బాబు, అబేదా భాను, మహేందర్, కిరణ్, సుధాకర్, సురేందర్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాల్య మిత్రునికి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

బాల్య మిత్రునికి అండగా చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతనిచ్చారు. పాలకుర్తి గ్రామానికి చెందిన పెద్దూరి అశోక్ ఇటీవలే మృతి చెందడంతో బాల్యమిత్రులు అందరూ కలిసి గురువారం రూ.1,20,000లు చెక్కురూపంలో ఆర్థికసహాయాన్ని అందజేశారు. అశోక్ పేదరికాన్ని అనుభవిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడని బాల్య మిత్రులు డాక్టర్ కల్నన్ బిక్షపతి, మారంశ్రీనివాస్, వీరమనేని యాకాంతరావు, గడ్డం యాకసోమయ్యలు తెలిపారు. బాల్య మిత్రునికి ఆర్థికంగా అండగా నిలవడం సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మం ది బాల్యమిత్రులు పాల్గొన్నారు.

ముదిరాజులు హక్కుల కోసం ఉద్యమించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

ముదిరాజులు హక్కుల కోసం ఉద్యమించి, రాజకీయంగా ఎదగాలని మాజీ సైనికుడు డాక్టర్ కల్నన్ మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల అవతరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు, మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్యలతో కలిసి బిక్షపతి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు రాజకీయంగా సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల లక్ష్మణ్, దాసరి మధు, మోకాటి కుమార్, నీరటి కొమురయ్య, రేగుల సోమయ్య, నీరటి చంద్రయ్య, నీరటి సోమయ్యలు పాల్గొన్నారు.

అర్హులందరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025లో భాగంగా అర్హులైన ప్రతీ ఒక్క రూ ఓటరుగా నమోదు చేసుకో వాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్న అన్నారు. గురువారం ఆయన తన కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 23,24 తేదీల్లో ఓట రు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణను అర్హులైన నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండినవారు, జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు.

23న ఉచిత గుండె వైద్యశిబిరం

నవతెలంగాణ-జనగామ

ఈనెల 23న జనగామ జిల్లా కేంద్ర సమీపంలోని చెంపహిల్స్ లో నిర్వహించుఉచిత గుండె పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు కోరారు. మారిన ఆహారపు అలవాట్లు , ఒత్తిడితో కూడిన జీవిత ఫలితంగా అనేక మంది గుండె జబ్బులతో బాధపడుతున్నారని తెలిపారు. వైద్యఖర్చులు అందరికి అందుబాటులో లేని కారణంగా పేద వారికి వైద్యం అందించాలనే లక్ష్యం తో జనవిజ్ఞాన వేదిక ,అరబిందో ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు, పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ప్రసాద్ రావు నేతత్వంలో ఈ నెల 23 వ తేదీన చంపక్ హిల్స్‌లో హార్ట్ స్క్రీనింగ్ టెస్ట్ ల కొరకు వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

శంకరయ్య మృతి సీపీఎం(ఎం)కు తీరనిలోటు



నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నామాల శంకరయ్య మృతితీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని వడ్లకొండలో నామాల శంకరయ్య మృతిచెందగా ఆయన భౌతికకాయంపై సీపీఐ(ఎం) జెండా కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ శంకరయ్య ఎర్రజెండా చేత పట్టినప్పటిన నాటినుండి చనిపోయేవరకు ఎత్తిన జెండా దించకుండా కడవరకు జెండాను మోసారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారు అన్నారు. పార్టీని ఈ గ్రామంలో పెంచడం కోసం చాలా కష్టపడి పని చేసారన్నారు. శంకరయ్య ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన చూపిన దారిలో ఎత్తిన జెండా దించకుండా మీ ఆశయ సాధనకోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లాకమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, బూడిద గోపి, దండబోయిన సికిందర్, మాదోజు రామాసోఖం, బొట్టు సూరి, కాస జగన్, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
శుక్రవారం నవంబర్ 22, 2024
www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్



నవతెలంగాణ-కొత్తగూడ

గంగారం మండల టీఎస్ యూటీఎఫ్‌మండల అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఎహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎన్నిక కార్యక్రమానికి టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సువర్ణపాక సమ్మయ్య, ఉపాధ్యక్షులు చుంచ శ్రీనివాస్, వట్టం అనూష, కోశాధికారి బానోతు వీరులాల్, కార్యదర్శులు జి.అరుణ, బి.లలితాదేవి, వై.ప్రశాంత్, ఆడిట్ కమిటీ ఎం.వీరస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈసందర్భంగా మల్కం వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యలను సాధించడంలో ముందున్నటువంటి ఏకైక సంఘం టీఎస్ యూటీఎఫ్ అని, రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ నుండి బరిలో దిగుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డిల ఆదేశాలనుసారంగా ఉమ్మడి వీరారం, బాల్య తండా, గ్రామపంచాయతీ నందు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వీరారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్, బుర్ర నవీన్, మహేష్‌నాయక్, బావుసింగ్‌నాయక్,సోమ నాయక్, సురేష్‌నాయక్, నరేష్, గోపి, శ్రీను, వారితో పాటు సీనియర్ నాయకులు బానోతు హరిసింగ్, జిట్టి రామన్న, రామచంద్రు, కేలోతు వెంకన్న, పీరయ్యా, సిరినాయక్, శంకర్ తదిరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో 36 కుంటలలో 35-40 ఎంఎం(2024 -25) సంవత్సరానికి గాను అన్ని గ్రామాలలో మత్స్యకారుల సొసైటీలకు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మత్స్యకార సొసైటీ అధ్యక్షులకు అందజేయడం జరిగింది. 36 చెరువులకు గాను 66,6900 లక్షల చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు లింగాల పిచ్చయ్య, మండల ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు మండల్ ఎంపీవో, మండల వ్యవసాయ అధికారి వెంకన్న, జిల్లా మత్స్యశాఖ ఇన్స్‌పెక్టర్ దామెర శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లు పెంచాలి

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోస్టాఫీసు ఎదుట నిరసన



నవతెలంగాణ కేసముద్రం రూరల్

:కేసముద్రం మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ఎదుట సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత నేత కార్మికులకు నెలకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ పెంచి ఇస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల హామీ అమలు చేయాలని, ప్రతి నెలా 1వతేదీన పెన్షన్ ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు చాగంటి కిషన్‌రెడ్డి, మోడేం వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జల్లే జయరాజ్, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, గుత్ప సమ్మయ్య, మహిళలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

పక్షపాతంగా వ్యవహరించిన పోలీసులు



నవతెలంగాణ-బయ్యారం:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించి పక్షపాతంగా వ్యవహరించిన పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుల మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఏనుగుల ఐలయ్య, జిల్లా నాయకులు అంగోతు శ్రీకాంత్ నాయక్, మండల నాయకులు జరుపుల శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ జగన్, రేఖ యాకయ్య, వీరబాబు, దేవోజీ, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన శ్రీకాంత్



నవతెలంగాణ- దంతాలపల్లి

దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన వల్లపు వెంకన్న-లక్ష్మి దంపతుల కుమారుడు వల్లపు శ్రీకాంత్ ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఆర్మ్డ్ రిజర్వ్డ్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచాడు. కడు పేదరికంలో ఉన్నా లెక్కచేయకుండా సూర్యాపేటలో పేపర్‌బాయ్ గా పని చేస్తూ తన సొంత ఖర్చులకు తానే సంపాదించుకుంటూ కష్టపడి ఉద్యోగం సాధించారు.

నూతన డీఈవోకు అభినందనలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ రవీందర్ రెడ్డిని యూటీఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే. "హకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.స్వప్న ఎ.రవికుమార్, కార్యదర్శులు పి.మంజుల, ఎన్.జనార్ధనా చారి, ఎం.మంజుల, ఎం.ప్రవీణ్, బి.హరినాయక్, ఎ.వెంకటేశ్వర్లు, ఎస్కే. ఇమామ్, పి. ప్రసాద్, కె.యాకయ్య, ఇ సునీత, బాలరాజు, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి

మెపా జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్



నవతెలంగాణ-దంతాలపల్లి

ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చాలని, ముదిరాజ్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ సుప్రీంకోర్టు పరిష్కరించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజుల నివేదికను తెలంగాణ బీసీ కమిషన్ సుప్రీంకోర్టుకు వెంటనే పంపాలన్నారు. తెలంగాణలో ఎక్కువ శాతం జనాభా కలిగిన ఉన్నా ముదిరాజ్‌లను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి అవకాశాలు కల్పించాలన్నారు. మత్స్య సహకార సంఘం గ్రామాలలో గతంలో మాదిరిగా అవినీతి జరగకుండా ఉండాలంటే మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షులుగా యువత పోటీ చేయాలని వారికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నా జయప్రదం చేయండి



నవతెలంగాణ-బయ్యారం:

మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నవంబర్ 23న బయ్యారం మండల కేంద్రంలో, నవంబర్ 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వామపక్ష రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవనంలో సమావేశంలో ఎఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజయ్య, ఎఐకేఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి భిక్షం, టీయూసీఐ బిల్లకంటి సూర్యం, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదార్‌లు పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎంఎస్‌పీ చట్టం చేస్తామని పార్లమెంటులో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేస్తుందని, ఈ చట్టాలు రైతులకు ఉరితాళ్లుగా మారతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం దుర్మార్గమని, రైతులను మోసం చేయడమేనని వారు విమర్శించారు. 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని, ఈ కార్మిక చట్టాల సవరణ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యజమానులకు ఉపయోగపడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని, ఇది కార్మికులకు చాలా నష్టదాయకమన్నారు. తక్షణమే నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ నెల 23 వ తేదీన మండల కేంద్రంలో, 26 వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, ఎఐకేఎంఎస్ జిల్లా నాయకులు యాకన్న, తోకల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బండెల కళింగ రెడ్డి, ఐఎఫ్‌టీయూ నాయకులు నేతకాని రాకేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులంతా ఐక్యంగా ఉండాలి

మత్స్య వృత్తిని కాపాడుకోవాలి.. మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు దుండి వీరన్న





నవతెలంగాణ -మరిపెడ

మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని గ్రామాలలో, మండలాలలో గురువారం మత్స్య కార్మికులు ఘనంగా మత్స్య కార్మికుల ప్రపంచ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు దుండి వీరన్న అందరికీ ఉదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత్స్యకారులందరూ నవంబర్ 21న పండుగ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని, మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టాలని, మత్స్య అభివృద్ధిని పెంపొందించాలని, మైదాన ప్రాంతంలోని చెరువులు, కుంటలను అభివృద్ధిపరచాలని, మత్స్యకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని తెలంగాణ మత్స్య శాఖకు రూ.3000 కోట్ల నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని జీవో ఎంఎస్ నెంబర్ 74, జీవో ఎంఎస్ నెంబర్ 98, జీవో ఎంఎస్ నెంబర్ 4 మొత్తం ఆరు జీవలను అమలుపరుస్తూ చెరువులు, కుంటలు మత్స్య సంపదపై పూర్తి హక్కులు మత్స్యకారులకే చట్టపరమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, చేప పిల్లల పంపిణీలో దళారి వ్యవస్థకు తావు లేకుండా వచ్చే సంవత్సరం ఏప్రిల్, మే మాసంలోనే సంఘాల అకౌంట్లోనే నగదు బదిలీ చేయాలని అప్పుడే మత్స్యకారులు అభివృద్ధి చెందే విధంగా ముందస్తుగా చేప పిల్లలు తెచ్చుకొని చెరువుల కుంటల్లో పోసుకుంటారని, చనిపోయిన ప్రతి మత్స్యకారునికి రూ.పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇల్లు లేని మత్స్య కార్మికులకు ఇల్లు నిర్మించాలని, వ్యక్తిగత రుణ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చట్టసభల్లో ముదిరాజ్‌కు ప్రాధాన్యతనివ్వాలి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభాలో ముదిరాజ్‌లు అత్యధికంగా 13శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మరిపెడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజ్‌లకు బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మరిపెడ 12వార్డు కౌన్సిలర్ బయ్య భిక్షం, సొసైటీ డైరెక్టర్లు సూరబోయిన మల్లయ్య, కొండ ఉప్పలయ్య, చిదుముల వెంకన్న, కర్నె ఉప్పలయ్య, కొండ చిన్న ఉప్పలయ్య, సుంకరి రవి, సుంకరి శ్రీను, తమ్మనబోయిన లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బయ్య పెద్ద భిక్షం, సుంకరి ఉప్పలయ్య, బొజ్జ నర్సింహా, వెంకన్న, రమేష్, సుంకరి అశోక్, యాకుబ్, కర్నాకర్, నక్కా మల్లేష్, భిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను, మల్లయ్య, యల్లయ్య, సుంకరి కార్తిక్, వెంకటేష్, మత్స్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు 10/10 జీపీఏ సాధించేలా కృషి చేయాలి

విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి

జడ్పీపీఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని జడ్పీపీఎస్ బాలుర పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గుడ్లు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మండల స్థాయి చెకుముకి పరీక్షలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి షీల్డులు అందజేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. విద్యార్థులకు 10/10 గ్రేడ్ సాధించడానికి 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు 10/10 జీపీఏ సాధించేలా కృషి చేయాలని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రత్యేక తరగతులు ప్రత్యేక చాప్టర్ వైస్‌గా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. తిరిగి మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని ఆలోపు విద్యార్థులు మరింత పురోభివృద్ధి సాధించాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, ఉపాధ్యాయులు, హరిశంకర్, సునీత, శ్రీనివాస్, శరత్‌బాబు, అనిల్ కుమార్, సంధ్యారాణి, శ్రీధర్, ప్రమీల, వెంకటేశ్వర్లు, యాకలక్ష్మి పాల్గొన్నారు.

హైవే రోడ్డును శుభ్రం చేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని నేషనల్ హైవే 365 రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక దుబ్బ, మట్టిని గూడూరు కాంగ్రెస్ నాయకులు గురువారం శుభ్రపరచారు. హైవే రోడ్డుకు ఇరువైపులా ఇసుక దుబ్బ మట్టి పేరుకపోవడంతో పలు వాహనదారులకు, షాపు యజమానులకు, మండల ప్రజలకు హాని జరుగుతూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలునాయక్ తన సొంత ఖర్చుతో ఇసుక దుబ్బను చీపిర్లు పట్టి ఊడ్చి శుభ్రపరిచారు. ఈకార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసిమల్ల యాకయ్య, మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ.రసూల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్, మండల కార్యదర్శి సుర గంగయ్య టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, టౌన్ కాంగ్రెస్ కార్యదర్శి సూర శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, రూపురెడ్డి వెంకటరెడ్డి, అరుకాల కళ్యాణ్, జిలుగుల వెంకన్న, హుస్సేన్.పానుగంటి వీరస్వామి, ఎలమందల సమ్మయ్య, రాచర్ల నాగయ్య, బత్తుల వెంకన్న, తోగర్ ఎల్లయ్య, అంకుష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్‌లు పాల్గొన్నారు.

జీవనోపాధిని దెబ్బ తీసే బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలి

కార్మిక జేఏసీ ఎస్‌కేఎం డిమాండ్



నవతెలంగాణ-గార్ల:

రైతులు, కార్మికుల, ప్రజల జీవనోపాధిపై దెబ్బతీసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా, ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఎస్‌కేఎం కార్మిక జేఏసీ నాయకులు జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణలు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర పాలకులు కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వలన దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ప్రకటించాలని, చట్టబద్ధంగా పంటలను కొనుగోలు చేయాలని రైతులకు పూర్తి పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బడా కార్పొరేట్ సంస్థల అధిపతులైన అదాని, అంబానీ తదితర బడా కార్పొరేట్ దారులకు రూ.16 లక్షల కోట్లు రద్దు చేసిన ప్రభుత్వం, రైతులకు కనీసం ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలను నిరసిస్తూ ఈనెల 23వ తేదీన మండల కేంద్రంలో, 26వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జి.సక్రు, పి.రాధాకృష్ణ,జె.వెంకన్న, కె.ఈశ్వర్ లింగం, ఎ వెంకన్న, పి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు సన్మానం..



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన రవీందర్ రెడ్డిని టీటీయూ జిల్లా అధ్యక్షులు కె.భిక్షంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న రాష్ట్ర కార్యదర్శి బీవీ ప్రసాద్‌లు ఘనంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల టీటీయూ అధ్యక్షులు శ్రీనాథ్, టీటీయూ బాధ్యులు అందరూ కలిసి అభినందనలు తెలిపార

డీఈవోకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-బయ్యారం:

మహబూబాబాద్ జిల్లా నూతన డీఈవో గా బాధ్యతలు తీసుకున్న రవీందర్ రెడ్డిని గురువారం టీఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రవీందర్ నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీని పై వారు సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.



లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని, ప్రభుత్వానికి తొత్తుగా, పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా భూసేకరణకు నిరాకరించిన వాళ్లను పోలీసులతో బెదిరించాలని చూడడం సరికాదన్నారు. అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వం దమనకాండ నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు? ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా ప్రభుత్వం భూసేకరణ చేపట్టడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన వ్యతిరేకి అని విమర్శించారు. కేటీఆర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజనులతో కలిసి చేపట్టనున్న గిరిజన మహా ధర్నాను ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి సారించకుండా, కేసీఆర్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారని ఆరోపించారు. రైతులు ధాన్యం విక్రయం కోసం అవస్థలు పడుతున్నారని, రుణమాఫీ కాక, రైతు భరోసా లేక రైతాంగం చిన్నాభిన్నమైందని విమర్శించారు. లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మండల యూత్ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, దుంపల సమ్మయ్య, పసులేటి వెంకటరామయ్య, మాజీ సర్పంచ్‌లు ధరావత్ భీమానాయక్, నునావత్ బాలు నాయక్, జాటోత్ హేమాని, మాజీ ఎంపీటీసీ జాటోత్ వెంకన్న, బానోత్ శ్రీను, జాటోత్ దస్రు నాయక్, చిలుక భిక్షపతి, కూకట్ల వీరన్న, గంగాధర్, వెంకటేష్, నవీన్, రవి, సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల పోలపల్లిలో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల పోలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, సీఆర్‌పీ ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

యూనియన్ బ్యాంక్ మేనేజర్: అజయ్



నవతెలంగాణ-దంతాలపల్లి

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగి మహిళా శక్తిని నిరూపించాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి సంక్షేమ పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, సీఐఎఫ్, ఎంటర్‌ప్రైజెస్, మహిళాభివృద్ధి సంక్షేమ పథకాలకు రైతులు పొందుతున్న రుణాలు, బ్యాంకు ఇన్సూరెన్స్, అంశాలపై గురువారం మహిళలకు, రైతులకు, అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కుందన్ కుమార్‌సింగ్, అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ రామేశ్వర్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ గుర్రాల రమణమ్మ, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు చిల్ల నిరంజన్, వీరగాని మల్లేష్, మద్దిరాల రమేష్, పులుసు చంద్రకళ, తండ స్వప్న, చంద్రమౌళి, రామకృష్ణ, మహిళలు రైతులు పాల్గొన్నారు.

దళిత గిరిజన భూములు లాక్కున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

బి.విజయ సారథి సీపీఐ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-కురవి

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరిట వందలాది ఎకరాల దళిత, గిరిజన భూములు లాక్కొని ఈరోజు నీతులు పలుకుతూ పోరాటాల పేరుతో హడావుడి చేయడం సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం కురవి మండల కేంద్రంలో తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాల పేరుతో కేవలం దళిత, గిరిజన భూములను బలవంతంగా లాక్కొని వారిని బజారున పడవేసిన చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పాలకులు తమ అవినీతి విధ్వంస పాలన కప్పిపుచ్చుకోవడడానికి నేడు ఆర్భాటాలు చేయడం ద్వంద నీతికి నిదర్శనమని, ఎన్ని వేషాలు వేసినా తెలంగాణ ప్రజలు వారిని నమ్మరని ఏద్దేవా చేశారు. 100 సంవత్సరాల నిండబోతున్న ఏకైక పార్టీ మన సీపీఐ మాత్రమేనని, పార్టీ శత జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని, పార్టీ సభ్యత్వాన్ని గ్రామ గ్రామాన పూర్తిచేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2025 సభ్యత్వాన్ని పార్టీ శ్రేణులకు అందించారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరావు, సీపీఐ కొరవి, మరిపెడ, దంతాపల్లి, డోర్నకల్ మండల కార్యదర్శులు కరణం రాజన్న, మారగని బాలకృష్ణ, పోలేపాక వెంకన్న తురక రమేష్, నాయకులు దొంతు రామూర్తి, ఆర్.రవి, నిలుగొండ నాగేశ్వర్‌రావు, రేపాకుల పాపయ్య, బొల్ల వీరన్న, కొలగాని శ్రీనివాస్, అచ్చమ్మ పాక రజిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్-కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి అక్టోబర్ 27నుండి రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ బంజారాహిల్స్ హైదరాబాదులో లివర్ సంబంధిత సమస్యకి చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తన పిల్లలు సాయంతో టీచర్ల ద్వారా మొత్తం రూ.71వేల రూపాయలను పోగు చేసి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి, కన్నూరి రమేష్ , కొల్లురీ సదానందం, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కష్టపడి పిల్లల్ని చదివించాలి

నవతెలంగాణ-మహదేవపూర్



తల్లిదండ్రులు వారి పిల్లల చదువు కోసం ఎంతకష్ట అయిన చదివించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని మహదేవ్‌పూర్ సీఐ రాంచదర్‌రావు, పలిమెల ఎస్సై తమాషా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొదేడు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దన్నారు. అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలను అమర్చడం కానీ, వాటిని వేటాడటం కానీ చేయొద్దని సూచించారు. గ్రామంలో అనుమానస్తులు కనబడితే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవం వేడుకలు

నవతెలంగాణ-గణపురం

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.



ముందుగా జెండా ఆవి ష్కరించారు. అనంతరం వారు మాట్లా డుతూ మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట వెయ్యాలని వారి సంక్షేమానికి ప్రత్యేక కృషి అందించాలని అన్నారు. ప్రభుత్వం పీఎంఎంఎస్ వై చిన్న అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని అన్నారు. బిసి డి నుండి బీసీలు కి ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రకటించారు కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన మార్చడం లేదని త్వరగా మార్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ లు కట్ల మల్లయ్య,ఈడ బోయిన వెంకన్నమత్స్యశాఖ కార్యదర్శి గణపతి, డైరెక్టర్ గుళ్ల రాజకుమార్, నాయకులు పల్లెబోయిన చిన్న రాజయ్య మామిడి చిరంజీవి, పరుషవెని రాజయ్య,దామ చేరాలు,అల్లం రవీందర్,బోళ్ల సదానందం, మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, పల్లెబోయిన రవీందర్, మద్దెల అశోక్, బోళ్ల బాలకృష్ణ, ఆకుల శ్రీను,తేలు రామచందర్, మాల వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు

మల్హర్‌రావు : ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని తాడిచర్లలో గురువారం ముదిరాజ్ కులస్తులు భారీ ఎత్తున ర్యాలీతో తరలివచ్చి జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీతో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు ముదిరాజ్ కులస్తులు అందరూ కలిసి కట్టుగా పనిచేస్తూ బిసిడి నుంచి ఏకు మార్చాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కారుపాకల శంకర్, ఆకుల నర్సింగం, ఆకుల పర్వతాలు, గోస్కుల లక్ష్మయ్య తాడిచెర్ల సొసైటీ చైర్మన్ భువనగిరి ఓదెలు, మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్, మండల యువత అధ్యక్షులు ఆకుల సతీష్, మండల ఉపాధ్యక్షులు కుంట సదానందం, ప్రచార కార్యదర్శి బోనగిరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారు ఆకుల నరేష్, గ్రామ అధ్యక్షులు బొంతల శంకర్, గ్రామ యూత్ అధ్యక్షులు ముద్రవేణి నితిన్, భూమయ్య శీను, సదానందం, క్రాంతి కుమార్ సది శ్రావణ్ ప్రశాంత్ మహేష్, ఓంకారం, రాకేష్ ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజుల ఆదేశాల మేరకు ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకను సొసైటీ అధ్యక్షుడు చిలుక మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎడ్ల రాజు. ఉపాధ్యక్షుడు బీస సదయ్య. డైరెక్టర్స్ చింతల పెళ్లి తిరుపతి బీస నరేష్ ఎడ్ల రమేష్ చిలుక వెంకటేష్ చిలుక ప్రశాం త్ కుల పెద్దమనిషి దాసరి అంజనేయులు. మరియు కుల సభ్యులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఓటు నమోదుకు ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆది వారాల్లో రెండు రోజులు బీఎల్ ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. voters.eci.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి, 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎత్తరాజి గణేష్ తండ్రి ఎత్తరాజి తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం శ్రీనుబాబు



బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై అసత్య ప్రచారాలు తగవు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీలపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడటం శోచనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని పలిమెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండె బోయిన చిన్నన్న అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా ఉన్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ మండల అధ్యక్షులు దందేర రాజేందర్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, రాజేష్, జయాకర్, రాజారామ్, సంతోష్ పాల్గొన్నారు.

25న యాదవ కులస్తుల సమావేశం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలో అమ్మ గార్డెన్‌లో 25న యాదవ కులస్తుల సమావేశం నిర్వహించనున్నట్టు యాదవ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి మాదం కొమురయ్య, జిల్లా కార్యదర్శి కుర్రె మల్లయ్య తెలిపారు. ఈ ఎన్నిక 25వ తేదీన ఉదయం 10గంటల నిర్వహించనుండగా మండలంలోని అన్ని గ్రామాల యాదవులు పాల్గొని అధ్యక్షుడిని ఎన్నుకోవావాలని సూచించారు.

మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

500 యాస్పిరేషన్ బ్లాకులు ఏర్పాటు
డిమాండ్ ఉన్న పంటలనే సాగు చేయాలి
కేంద్ర సహాయ మంత్రి జయంతి భాయ్ బాంబునియా
ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలన

నవతెలంగాణ-రేగొండ

మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసమే కేంద్ర ప్రభుత్వం 500 అస్పిరేషన్ బ్లాక్‌లను ప్రకటించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిబాయి బాంబునియా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కేంద్ర సహాయ మంత్రి పర్యటించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో రైతు సహకార సంఘాన్ని కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బాంబునియా పరిశీ లించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. బయాలజికల్ పాఠ్యాంశాన్ని విద్యార్థులు చదివి మంత్రికి వినిపించారు. దీంతో మంత్రి విద్యార్థులను



అభినందించారు. పాఠశాలకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి కి విద్యార్థులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్యానికి పిల్లల విద్యకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరు అవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమందికి వైద్య సేవలు అందుతున్నాయని అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. మాత శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణుల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రూపురెడ్డిపల్లి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ లో ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో భూసారాన్ని బట్టి పంటలు సాగు చేయాలని అన్నారు. దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సిడబ్ల్యుసి కేంద్రాలను అందుబాటులోకి తేవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తారం, పలిమల మండలాలను నీతిఅ-యోగ్ ఎస్పిరేషన్ బ్లాక్లుగా ప్రకటించినట్లు తెలిపారు. మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన కేంద్ర సహాయ మంత్రికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిషేధర్‌రెడ్డి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మంత్రి అదనపు కార్యదర్శి కుషప్పు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ మోతే బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ రూపురెడ్డి భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-చిట్యాల

చెకుముకి జిల్లా స్థాయి పోటీలకు మండలంలోని జూకల్ విద్యార్థులు మండలస్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెకుముకి మండల కన్వీనర్ సూధం సాంబమూర్తి గురువారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎంఈఓ కోడిపాక రఘుపతి, ఎంపీడీవో జయశ్రీ, చిట్యాల రెండో ఎస్సై శాఖన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. విద్యార్థులు ఈ విజయం సాధించడం పట్ల జూకల్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు గిరగాని కృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మహదేవ్‌పూర్ : మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి జెడ్‌పిఎస్ఎస్ సూరారం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రభుత్వ తెలుగు మీడియం నుండి జెడ్పిఎస్ఎస్ కాళేశ్వరం జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి గ్రీన్ ఉడ్ హైస్కూల్ మహాదేవపూర్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన మహదేవ్‌పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామచందర్‌రావు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమం చెకుముకి మండల కన్వీనర్ బి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించగా విశిష్ట



అతిథిగా మండల విద్యాధికారి బి ప్రకాష్‌బాబు హాజరయ్యారు. కార్యక్రమంలో బాలుర ప్రధానో పాధ్యాయులు రాజిరెడ్డి, బాలికల ప్రధానో పాధ్యాయురాలు పి సరిత, ఉపాధ్యాయులు సూరారం వెంకటేశ్వర్లు, అంబట్పల్లి నుండి రంగా రావు, బొమ్మాపూర్ నుండి భాస్కర్, రాజబాబు, బాలికల స్కూల్ నుండి మధు, కాళేశ్వరం నుండి రాజేందర్, కేజీబీవీ నుండి పిజిక్స్ టీచర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపురం : పాఠశాలస్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి చెక్‌ముకి టాలెంట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హాజర య్యారని, ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసినట్లు చెప్పారు. మండలస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జిల్లా స్థాయి స్థాయి పోటీలకు ఎంపికచేస్తారని అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీక్షలపై భయం ఉండదని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివ శంకర్, హెచ్ఎం దేసు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, షకీరా బేగం, రాంబాబు, రమేశ్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, సత్యనారాయణ, హేమలత, పీడీ సరిత, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును జనవిజ్ఞాన కన్వీనర్ అనిల్‌కుమార్ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగళి విజయ పాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతథిగా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు విజయభాస్కర్ హాజరై మాట్లాడారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచడం కోసం చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తు న్నామన్నారు.అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి విద్యార్థులకి ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలు నాగరాజు, శ్రీకాంత్, సాంబయ్య,రఘు, సంపత్ కుమార్,వినయ్ కుమార్ ,రాజు,శ్రీనివాస్ పద్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి చేర్చాలి

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాదు రఘు
ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ చేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సాదు రఘు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల జీవన విధానంపై దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం మత్స్యకాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, మత్స్య సంపదపై పూర్తి హక్కులు ముదిరాజ్‌లకు బెస్తలకు, గంగపుత్రులకు మాత్రమే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 50ఏండ్లు దాటిన మత్స్యకారులకు



పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు శానబోయిన వెంకట మల్లయ్య పిట్టల వెంకటస్వామి రాజు వెంకటేశ్వర్లు సురేష్ భరతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముదిరాజ్ మహాసభ జెండా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పిట్టల సారయ్య, సాదు చక్రపాణి, తాడ్వాయి మండల అధ్యక్షులు రంగరబోయిన జగదీశ్, రేసు సురేష్, మట్టుపల్లి రతన్, పిట్టల బుజ్జన్న, పిట్టల సారయ్య, పాండవుల సమ్మయ్య, పాండవుల సాయి , మట్టుపల్లి నరేష్, డ్యాగల కిరణ్, కల్లెబోయిన రాజన్న, రవి, మల్లబోయిన సతీష్, గొర్రె మహేందర్, పిట్టల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని పస్రా, గోవిందరావుపేట, చల్వాయి, మచ్చాపూర్ గ్రామాలలో జెండావిష్కరణలు చేశారు. సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, కక్కు సాంబయ్య, పులిగుజ్జు సురేష్, కక్కు సుమన్, మొటం సాంబయ్య, బండి సదయ్య, బండి మల్లేశం, రేగుల లక్ష్మయ్య, కౌంటం కిరణ్, రమేష్, గోనెల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెలిశాల, పెద్దపల్లి గ్రామ ఎస్సీ సెల్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం వెలిశాల, పెద్దంపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ కమిటీ వేశారు. వెలిశాల ఎస్సీ సెల్ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు -పొతుగంటి వీరయ్య, అధ్యక్షులు -బోయిని రాజయ్య (కథల), ఉపాధ్యక్షులు -బోయిని మధుకర్, రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి -రత్న శంకర్, కార్యదర్శి-బోయిని రాజు, కోశాధికారి -బోయిని సంపత్, ప్రచార కార్యదర్శులు- బోయిని రమేష్,ప్రేమ్‌రాజ్, సహాయ కార్యదర్శులు -కోడూరి సారయ్య, తాళ్లపల్లి సమ్మయ్యను ఎన్నుకున్నారు.

పెద్దంపల్లి ఎస్సీ సెల్ గ్రామ కమిటీ

పెద్దంపల్లి ఎస్సీ సెల్ గ్రామ కమిటీ గౌరవ



అధ్యక్షులు-శాస్త్రాల నర్సయ్య, అధ్యక్షులు-వాసాల రవి, ఉపాధ్యక్షులు-చిట్యాల భద్రయ్య, ప్రధాన కార్యదర్శి-అంబాల కొమురయ్య, కోశాధికారి-రాం సారయ్య, కార్యదర్శి-శాస్త్రాల సదయ్య, ప్రచార కార్యదర్శిలు-శాస్త్రాల కొంరయ్య, చిట్యాల రాజు, సహాయ కార్యదర్శిలు-అంబాల రాజు, చిట్యాల



సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు-కన్నూరి చేరాలు, బోయిని శ్రీను, శాస్త్రాల రాయ కొమురయ్య, బోయిని సురేష్, చిట్యాల వంశీ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, నాయకులు చిట్యాల శ్రీను, బూడిద సర్వోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణం కోసమే గాయత్రి హోమం

గాయత్రీ పరివార్ యుగ శిల్పి సదానందం

నవతెలంగాణ-గణపురం

లోక కళ్యాణం కోసమే గాయత్రి హోంమం నిర్వహించినట్టు గాయత్రి పరివార్ యుగ శిల్పి సదానందం అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బండారి రాజయ్య బుచ్చమ్మ, బండారి శంకర్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో గాయత్రి హోమం నిర్వహించారు. ఈ హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాలుగేండ్లుగా రాజయ్య, శంకర్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హోమం అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పుత్రులు ఆచార్య రమేష్, బాల కొమురెల్లి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్.. ఎగిసిన నీరు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల కేంద్రానికి సమీపంలో భూపాలపల్లి వైపుగా జాతీయ రహదారిని ఆనుకొని కేటీపీపీకి నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులైన్ గేట్ వాల్వ్ బుధవారం పగిలిపోవడంతో నీరు ఒక్కసారిగా ఎగిసి పడింది.



కాళేశ్వరం సమీ పంలోని గోదావరి నుంచి చెల్పూర్ సమీపంలోని కేటీపీపీకి నీటి సరఫరా కోసం గతంలో భారీ పైపులైన్ ఏర్పాటు చేసి అక్కడక్కడ పెద్ద గేట్‌వాల్స్ అమర్చారు. నీటి ప్రెషర్ కారణంగా మండల కేంద్రానికి సమీపంలో గేట్వాల్వ్ పగిలిపోవడంతో పెద్ద ఎత్తున నీరు బయటకు వచ్చింది. సుమారు గంట పాటు నీరు వథాగా పారింది. సమాచారం అందుకున్న సిబ్బంది నీటి సరఫరాను నిలిపివేశారు.

బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రంలో బీసీ జన గణనతో పాటు కుల గణన చేపట్టి ఏ బి సి డి లుగా రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కుల గణన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు గురువారం లేఖ రాసినట్టు జాతీయ బీసీ సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామియాదవ్ తెలిపారు. బిసి కులాలకు దామాషా జనాభా ప్రకారం చట్టసభలు స్థానిక సంస్థల ఎన్నికలు ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ కల్పించాలని, బిసి కులం కానీ రెడ్డి గాండ్ల కులానికి సంబంధించి బీసీ సర్టిఫికెట్లు పొందారని వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. ఎంబిసి కులాల అభివద్ధిని పరివేక్షించడానికి ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు అన్ని జిల్లా కేంద్రాలలో కన్వెన్షన్ హాల్‌లో ప్రెస్‌క్లబ్ స్టడీ సర్కిల్ లైబ్రరీ క్యాంటీన్లను నిర్మించాలని కోరారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మతి చెందిన సంఘటన గురువారం మండలంలోని గిద్దె ముత్తారం గ్రామంలో జరిగింది. ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన శుద్ధపల్లి పవన్ (24) బైక్ అదుపుతప్పి కిందపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్టు మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మత్స్యకారుల అభివద్ధికి కృషి చేయాలని మత్సశాఖ భూపాలపల్లి జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ గురువారం మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నిర్వహించిన మత్స్యకారుల దినోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ కలిసి మత్స్యకారులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మత్స్యకార్మికుల సహకారం ఎంతో ఉందన్నారు. మత్స్యకారులకు చేపపిల్లకు బదులుగా నగదు పంపిణీ చేయాలన్నారు. మత్స్యకారులకు చేసిన సేవలకు గుర్తింపుగా జంగిడి శ్రీనివాస్ రాష్ట్ర చైర్మన్ మేమేంటో అందజేశారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని కాక తీయ గ్రామీణ వికాస బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్ సిబ్బందికి సైబర్ మో సాల పట్ల అవగాహన కల్పిం చారు. ఇటీవల వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో



ఎస్బిఐ బ్యాంకులో భారీ చోరీ ఘటన జరగడంతో బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ సూచనలు చేశారు. బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించారు.

నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణ

డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు ఉపయోగపడతాయని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లిలోని ఆర్.ఎం.పి లు మొబైల్ సర్వీస్ పాయింట్ యాజ మాన్యం 1,45,000/- రూపాయలను సీసీ కెమెరాల ఏర్పాటుకై విరాళం చేసినట్టు తెలిపారు. భూపాలపల్లిలోని అన్ని వర్తక వాణిజ సంఘాలు, కాంట్రాక్టర్లు



సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విరాళాలు అందజేసి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్. ఆర్.ఎం.పి మొబైల్ సర్వీస్ పాయింట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యుత్ నష్ట నివారణకు చర్యలు

నవతెలంగాణ-ములుగు

మండలంలోని 11కేవీ ములుగు-2 పీడర్లో నష్ట నివారణకు విద్యుత్ అధి కారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. ములుగు సబ్ డివిజన్ సిబ్బంది



పోల్ టు పోల్ తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల మీటర్లను పరిశీలించారు. వాణిజ్య సంబంధిత, పరిశ్రమలు, వీధి దీపాలు, వాటర్ వర్క్స్ తదితర 961 మీటర్లను తనిఖీ చేయగా, వాటిలో 4నిలిచి పో యిన, 9కాలిపోయిన మీట ర్లను గుర్తించారు. పీడర్ పరిధిలోని 401 మీటర్లకు సీల్ వేశారు. వినియోగదారుల కేటగిరీ మార్పు, విద్యుత్తు చోరీ కేసులను గుర్తించారు. రూ.1,75,000బకాయిలు వసూలు చేశారు.ఈ సందర్భంగా వినియోగదారులకు తమ బకాయిలను క్రమం తప్పకుండా ప్రతి నెలా చెల్లించగలరని, దానికి ఆన్‌లైన్ సేవలు కూడా అందుబాటులో ఉన్నావని అవగాహన కల్పిస్తూ వివరించారు. తనిఖీల్లో ఏడీఈ వేణుగోపాల్, ఏఈ రవి, ఏఈ దేవీసింగ్, ఏఈ సంపత్‌రావు, ఏఈ సతీష్, ఇంజినీర్లు హరీష్, సాంబ రాజు, విష్ణు, శివ, అఖిల, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ..

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ సెక్రటరీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో మైక్ సెట్‌ను గురువారం బహుకరించారు. ఈకార్యక్రమానికి వక్తలు పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్నిరకాల వసతులను వినియోగించుకొని, పదవ తరగతిలో 10 / 10 జీపీఏ సాధించాలని, భవిష్యత్తులో ఉన్నతరంగాలలో ప్రవేశించి ఇలాంటి ఎన్నో సహాయ కార్యక్రమాలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు పూజారి సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ, ఎంపీపీఎస్ ఉప్పరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతూరు సుధాకర్ రెడ్డి, మోతే ఇంద్రసేనారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ రవి, ఉమాదేవి, రజిని, సైదా కౌసర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం..







నవతెలంగాణ-రాయపర్తి

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో మత్స్యకారుల సొసైటీ ప్రధాన కార్యదర్శి చెవ్వ యాకయ్య ముదిరాజుల జెండాను, గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సొసైటీ నాయకులు సోడెం శ్రీనివాస్, ముద్రబోయిన కుమారస్వామి, ముద్రబోయిన సుధాకర్, సోడపు ఉప్పలయ్య, నర్సయ్య, ఉప్పలయ్య, యాకయ్య, భిక్షపతి, సోడెపు ఎల్లేశం, సోడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి

పర్వతగిరి:

ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని ముదిరాజ్‌ల సంఘం మండల నాయకులు అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండలం వడ్లకొండ, చింత నెక్కొండ, కొంకపాక, చౌటపల్లి, గోపనపల్లి గ్రామాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి చేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ మత్స్యకారుల సొసైటీ సంఘ అధ్యక్షులు చింతకాయల సాంబయ్య, చింత నెక్కొండ ముదిరాజ్‌లు మాజీ ఎంపీటీసీ ముద్రబోయిన సుభాషిణి, వాసు, బాలబోయిన యాకన్న, బోనగిరి చంద్రశేఖర్, అశోక్, ఇద్దం వెంకన్నలాక వెంకన్న, కొంకపాక ముదిరాజ్‌లు బండారి దేవేందర్, అల్లాడి ఎల్లస్వామి, విజయ్ కుమార్, దండు అశోక్, పరశు రాములు, దేవేందర్, యాకయ్య, శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్లు, కుల పెద్దలు, కుల సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట:

మండల కేంద్రంలో మత్స్య కార్మికుల దినోత్సవాన్ని మండల అధ్యక్షులు హంస విజయరామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముదిరాజ్ కులస్తులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్య క్రమంలో విజయరామరాజు, అధ్యక్షులు చింతకా యల నరేందర్, వరగంటి సంతోష్, కుల పెద్దలు హంస మహేందర్, హంస నరేష్, కుల సభ్యులు ముత్యం రాజు, లక్క కుమారస్వామి, చింతకాయల నర్సయ్య, చింతకాయల లక్ష్మీనారాయణ, జెట్టబోయిన వీరభద్రయ్య, మేకల అరుణ్, లక్క రాజు, పిట్టల సమ్మయ్య, హంస సాంబయ్య, జెట్టబోయిన భిక్షపతి, దిండి రాములు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

నవతెలంగాణ-కాశీబుగ్గ



ఖిలా వరంగల్ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను గురువారం సన్ రైజ్ హైస్కూల్ లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వడుప్సా వరంగల్ జిల్లా కల్చరల్ సెక్రెటరీ గుల్లపల్లి గిరిధర్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలను పారదోలుటకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఇలాంటి మోటివేషన్ కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ పాఠశాల నుండి హాజరైన గైడ్ టీచర్లు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహుమతులు ప్రధానం చేశారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 28న నర్సంపేటలో జరుగుతున్న జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సామల శశిధర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ భాశెట్టి వెంకటేశ్వర్లు, టెస్ట్ మండల కన్వీనర్ వందన, అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల విద్యార్థి స్నేహిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరబిందో పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్

విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిధిలో చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు వివిధ పాఠశాలల నుంచి పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. గురువారం వర్ధన్నపేట మండల స్థాయి సైన్స్ 2024 సంబరాలు అరబిందో పాఠశాలలో నిర్వహించారు. చకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి జరిగిన ఈ కార్యక్రమానికి టెస్ట్ మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శులు గా తాబేటి లింగమూర్తి , గుగులోత్ విజయ్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో జిల్లా ప్రజా పరిషత్ కట్ర్యాల పాఠశాల, ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్‌ఎస్ ఇల్లంద, ఎంపిక కాగా ప్రైవేటు పాఠశాలలో ఆల్ ఫోర్స్ హై స్కూల్ స్కూల్ ప్రథమ స్థానం, పుష్కోస్ హై స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియం లో జడ్పీహెచ్‌ఎస్ చెన్నారం, పాఠశాల, రెసిడెన్షియల్‌లలో మైనారిటీ స్కూల్ విద్యార్థులు, కేజీబీవీ ఇల్లంద విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనాలుగు ప్రథమ స్థానాలలో విజేతగా నిలిచిన పాఠశాల విద్యార్థులు, ఈనెల 28న నర్సంపేటలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో పాల్గొంటారని. నిర్వాహకులు తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి హాజరైన గైడ్ టీచర్, విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్‌సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతే ఇంద్రసేనారెడ్డి



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన చెన్నారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు సౌమ్య, ఆనంది, అక్షిత్, గురుకుల పాఠశాల నుండి షణ్ముఖ ప్రియ, కీర్తన, వర్ష, సిద్ధార్థ గురుకుల పాఠశాల నుండి జస్వంత్, అనీష్, శశాంక్‌లకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. ఈనెల 28న నర్సంపేట లోని మహేశ్వరం గ్రామంలోని శివాని పబ్లిక్ స్కూల్ లో జిల్లా స్థాయి చెకుముకి పోటీలు జరుగుతాయని ఈపోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ అనిల్ కుమార్ చౌదరి, ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాస్ రెడ్డి, లావణ్య, రామకృష్ణ, విజయ్, సత్యప్రకాష్, గైడ్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకతను వెలికి తీసేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడానికే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా బైరి తిరుపతి, మెంబర్లుగా సలుగు రవీందర్, మహంకాళి రామస్వామి, జిల్లా పరిశీలకులుగా పాక శ్రీనివాస్ లు వ్యవహరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, సైన్స్ పట్ల మక్కువను పెంచడానికి చెకుముకి పోటీలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. 8,9,10 వ తరగతుల నుండి ఒక్కో విద్యార్థి చొప్పున ఒక గ్రూపు గా పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల (జమాల్ పురం) లయోలా హైస్కూల్ పర్వతగిరి, జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి పాఠశాలలు మండల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీఎస్ఎస్‌పర్వతగిరి ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, చింతనెక్కొండ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.అంజయ్య, పీడీ అనిల్‌కుమార్, గారే జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాత్మా హై స్కూల్‌లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-రాయపర్తి

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మండల స్థాయి చెకుముకి పోటీలను గురువారం మండల కేంద్రంలోని శ్రీమహాత్మా హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. మండల స్థాయి చెకుముకి పోటీల్లో శ్రీమాత్మా హై స్కూల్ విద్యార్థులు ప్రకాష్, శివకృష్ణ, శివ, కేశవపురం విద్యార్థులు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుంట రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్, దయాకర్, సరిత, కిరణ్, అనిత, రవీందర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ తోనే సమగ్ర అభివృద్ధి

ముగిసిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

నవతెలంగాణ - నెక్కొండ

సైన్స్ తోనే సమాజం మనుగడ ముడిపడి ఉందని, దేశ సమగ్ర అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదం చేస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్‌లు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. గౌతమి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ అనంతల కల్పన, సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ లతో కలసి మండల స్థాయి ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులలో సైన్స్ పట్ల పాఠశాల స్థాయి నుంచి అభిరుచిని పెంచేందుకు, నూతన ఆవిష్కరణలకు ఇలాంటి ప్రెండ్స్ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 11 పాఠశాలల విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాలల గైడ్ టీచర్లు ఐలయ్య సంపత్, బాబు, యాకయ్య, విజయభాస్కర్, భవాని, శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, దయాకర్ పాల్గొన్నారు.

ఈనెల 26న దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలి

ఎనుమాముల మార్కెట్‌లో రైతు సంఘాల ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈనెల 26న జరిగే కార్మిక కర్షక దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు కార్మికుల హక్కుల కోసం జరిగే దేశవ్యాప్త ఉద్యమాలలో రాజకీయాల కతీతంగా పాల్గొని పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు కుసుంబ బాబూరావు, వీరగోని శంకరయ్య, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు గంగుల దయాకర్, ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, సుంచు జగదీశ్వర్, పుల్లా రమేష్ వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, సుదమల్ల భాస్కర్ నాయకులు సాగర్, రాజన్న, మొగిలి, పాషా, నగేష్, హంసల్ రెడ్డి, ఐలయ్య, అజయ్, గోవర్ధన్, గోపాల్ పాల్గొన్నారు.

టెంట్ హౌస్ దగ్ధం..

రూ.26 లక్షల ఆస్థి నష్టం

నవతెలంగాణ- చెన్నారావుపేట



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టెంట్ హౌస్ దగ్ధమైన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన పోతరాజు మహేష్ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రూ.26 లక్షల టెంట్ హౌస్ సామాగ్రి దగ్ధమైంది. బుధవారం రాత్రి సమయంలో ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో చెలరేగిన మంటలతో ఇంట్లో ఉన్న టెంట్లు, డీజే బాక్సులు, సౌండ్ సిస్టంలు, సుమారు 600 కుర్చీలు, డెకరేషన్ వస్తువులు, ఇతర వస్తు సామాగ్రి మొత్తం సుమారు రూ.26 లక్షల విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని బాధితుడు పోతరాజు మహేష్ రోధిస్తూ తెలిపాడు. బాధితుడు మహేష్ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మృతుని కుటుంబానికి చేయూత

రూ.22 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఇటీవల మృతి చెందిన రొడ్డబోయిన రమేష్ కుటుంబానికి ఇల్లంద మాజీ సర్పంచ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రూ..22 వేల ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి ఎల్లాస్వామి, ముదిరాజ్ సంఘం గ్రామ నాయకులు పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ ద్వారానే పేదలకు న్యాయం

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చాడ మరియా సురేఖ

నవతెలంగాణ-వర్ధన్నపేట

పేద ప్రజలు అన్ని విధాల న్యాయం జరగాలంటే తెలుగుదేశం ద్వారానే జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చాడ మరియా సురేఖ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యతాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కూడా తెలుగుదేశం ద్వారానే ప్రజలు చైతన్యవంతమయ్యారని ప్రజలకు న్యాయం జరగాలంటే టిడిపిని ఆదరించక తప్పదన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారని పూర్వ కార్యకర్తలు నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో.. దీపికకు ప్రధమ బహుమతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎల్బీనగర్ లోని మసుమ్ అలీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని దీపిక డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈసందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ స్వామి మాట్లాడుతూ 57వ జిల్లా గ్రంధాలయ సంస్థ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో తమ పాఠశాలకు చెందిన దీపిక ప్రథమ బహుమతి గెలుపొంది జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ శశిజా దేవి, గంప అశోక్ చేతుల మీదుగా జ్ఞాపిక సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దీపికను హెచ్‌ఎం స్వామితో పాటు ఉపాధ్యాయులు జయబాల్ రెడ్డి, కనకయ్య, కమలాకర్, భిక్షపతి, శ్రీధరాచార్యులు, కిషన్, దేవేందర్, భాస్కర్, మోహన్‌లు అభినందించారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ లో..

సత్తా చాటిన గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి నెక్కొండ గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పనలు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సైన్స్ టాలెంట్ టెస్ట్ జన విజ్ఞాన వేదిక నిర్వాహకులు అభినందించారు.

మండల స్థాయి విజేతలు వీరే::

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలలో మూడు ప్రభుత్వ, ప్రైవేటు, ఆశ్రమ పాఠశాలల విభాగంలో మూడు జట్లు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి అర్హత సాధించినట్లు పోటీల కన్వీనర్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి గౌతమీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎండి.తన్వీర్, టి.అభినవ్, డి.విరించి రామన్, ఆశ్రమ పాఠశాలల విభాగంలో ఎస్అ.క్షిత, ఎ.లక్ష్మీ ప్రణతి, ఆర్.హర్షిత, జెడ్పిహెచ్ఎస్ సూరిపల్లి విద్యార్థులు చరణ్, అంజు శ్రీ, నిశాంత్‌లు ఎంపికయ్యారన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు.



మేయర్ ను కలిసిన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్

నవతెలంగాణ-వరంగల్

ఇటీవల నూతనంగా ఎన్నికైన బల్దియా వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశా రు. వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మేయర్‌కు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్లు మేయర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూజారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు మేకల రమేష్, దూకుడు సోమయ్య, సిలువేరు కోటేశ్వర్, బొంత సోమయ్య, ఓర్సు ఎల్లయ్య, ఓర్సు మల్లయ్య, చీఫ్ అడ్వయిజర్ గోల్కొండ సాంబయ్య, జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల హాస్టల్ తనిఖీ..



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, హాస్టల్ నిర్వహణను గురువారం జిల్లా గిరిజన అధికారి దాస్యం సౌజన్య, నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిరిజన హాస్టల్‌ను గత కొన్ని రోజుల ముందు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి, వార్డెన్‌కు తగు సూచనలు చేశారు. హాస్టల్‌లో నిర్వహిస్తున్న స్టీమ్ ఇంజన్ ఆవిరి యంత్రాన్ని ఉపయోగించడం లేదని, నిర్వహణ సక్రమంగా లేదని వారికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వారికి యంత్రాన్ని వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. నిర్వహణ ఎలా జరుగుతుందని కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, తహసీల్దార్ పరిశీలించి నివేదికను కలెక్టర్‌ను అందివ్వనున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, హాస్టల్ వార్డెన్ వీరమ్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి



నవతెలంగాణ-నెక్కొండ

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నాణ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించి తేమశాతం నిర్దేశించిన ప్రమాణం ఉన్న వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. మండలంలోని సూరిపల్లిలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించిన క్రమంలో నిర్వాహకులు తేమశాతం, తాలు, చెత్తచెదారం పరిశీలించి పరిశుభ్రంగా తేమ శాతానికి లోబడి ఉంటే వెంటనే కొనుగోలు చేసి రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ రాజకుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్, సొసైటీ సీఈవో వీరస్వామిలు ఉన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ కుమారస్వామికి పరామర్శ..



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందిగా పనిచేస్తున్న చిన్నపెల్లి కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ గార్డియన్ హాస్పిటల్‌కు వెళ్లి బాధితుడిని పరామర్శించి అతనికి మనో ధైర్యం కల్పించారు. డాక్టర్ ఖాళీప్రసాద్‌రావు తో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారితోపాటు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సూరిపల్లి విద్యార్థులకు ఇన్నర్ వీల్ క్లబ్ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ- నెక్కొండ

మండలంలోని సూరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దొమ్మటి అనిత, మూడు జానకిలకు పదో తరగతి ఆపై చదువుకులకు ఇన్నర్ వీల్ క్లబ్ సంస్థ చేయూతనందించేలా ముందుకు వచ్చినట్లు సూరిపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ 48వ వార్షికోత్సవం సందర్భంగా సూరిపల్లి పాఠశాల నుండి ఖేలో ఇండియా కోకో పోటీలలో పాల్గొని తృతీయ స్థానం సాధించిన దొమ్మటి అనిత, మూడు జానకి లకు బెడ్స్, ట్రంక్ బాక్సులు, ప్లేట్స్, గ్లాసులు, పాఠశాలకు 30 కుర్చీలు గురువారం అందించారు. పాల్గొన్నారు. సూరిపల్లి పాఠశాల విద్యార్థులకు చేయూతనందించిన క్లబ్ నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్, కోచ్ కోట రాంబాబులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఫౌండర్ నేరెళ్ల శోభవతి, క్లబ్ అధ్యక్షులు నంబూరి లావణ్య క్లబ్ కార్యదర్శి రేణుక, సబిత, ఉపాధ్యాయులు కిషన్ రావు, శ్రీనివాసులు , జోగయ్య కుమారస్వామి, నాగేశ్వరరావు, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

వేలేరు మండలం ఏర్పాటుకు కడియం సహకారం

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలాన్ని ఏర్పాటు చేయడంలో కడియం శ్రీహరి సహకారం ఉందని వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ అన్నారు. అప్పటి ఎమ్మెల్సీ, నేటి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కృషి ఎంత ఉందో అప్పటి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సహకారం అంతే ఉందని వారి సలహాల మేరకు గ్రామ పంచాయతీల నుండి తీర్మానాల కాపీలను అప్పుడు వేలేరు సర్పంచ్‌గా ఉన్న నేను తీసుకురావడంలో కృషి చేశానని మల్లికార్జున్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకే అప్పటి డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కి మండల ఏర్పాటుకు రిప్రసెంటేషన్ తనే స్వయంగా ఇవ్వడం జరిగిందని. కడియం శ్రీహరి వేలేరు మండల ఏర్పాటుకు సహకరించారన్నారు. విషయాలు తెలువకుండా మండల బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన అంశాలపై కౌంటర్ గా సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. కడియం శ్రీహరి సహకారం వల్ల ఎస్‌బీఐ బ్యాంకును కాజీపేట నుండి వేలేరు కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి సంపత్, మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | నవంబర్ 22, 2024 | www.navatelangana.com

ఎస్సార్ వర్సిటీలో ఘనంగా యంత్ర - 24 ప్రాజెక్ట్ ఎక్స్‌పో



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీ లో గురువారం యంత్ర -24ప్రాజెక్ట్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అల్ట్రాటెక్ సిమెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమయం లో ఎ 1టెక్నాలజీ వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీలలో ఎలా ఉపయోగ పడుతుందో ఉదాహరణలతో తెలిపారు. ప్రాజెక్ట్ ఎక్స్పో లు విద్యార్థులలో సజనాత్మకతను వెలికి తీస్తాయని, ఇతర విద్యార్థులు నూతన టెక్నాలజీలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ గార్గ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ లని సమీక్షించడానికి విచ్చేస్తున్న పారిశ్రామిక నిపుణుల ద్వారా అభిప్రాయాలను తెలుసుకొని వారి ప్రాజెక్ట్ లని అభివద్ధి చేసే అవకాశం ఉంటుంది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్పో లో నిపుణులు వివిధ విభాగాల ప్రాజెక్ట్ లని సమీక్షించడం జరిగింది. ఈ సమీక్షకు విద్యార్థులు, అధ్యాపకులు, హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అతిథులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి, డీన్ ఫాకల్టీ డాక్టర్ మహేష్ , వివిధ విభాగాల డీన్ లు హెడ్ లు విద్యార్థులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు హాజరయ్యారు.

వనభోజన కార్యక్రమం విజయవంతం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 24న గౌడ (గోపా)కార్తీక వనభోజన కార్యక్రమము వరంగల్, హనుమకొండ గోపా ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ ఏకశిలా చిల్డ్రన్స్ పార్క్ నందు నిర్వహిస్తున్నట్లు గోపా కమిటీ నాయకులు చిర్ర రాజు గౌడ్ తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండిపెద్దఎత్తున గౌడ కుల ప్రతినిధులు,కుల బంధువులు గౌడ కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బోనగాని యాదగిరిగౌడ్, తాళ్ల పెల్లి సురేష్ గౌడ, చిర్ర ఉపేందర్ గౌడ్ ,అనంతుల రమేష్ గౌడ్ మాచర్ల రమేష్ గౌడ్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్. పెద్ది ప్రవీణ్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ కాల్వల సత్యనారాయణ నిర్వాహకుల ను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయుల సమక్షంలో తహసిల్దార్ తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

చెకుముకి పోటీల్లో నవోదయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన చెకుముకి సైన్స్ పోటీల్లో ప్రైవేటు పాఠశాల విభాగంలో నవోదయ పాఠశాల నుండి 10, 9, 8 వ తరగతులకు చెందిన ప్రిన్స్ రాజా, హన్సిత, వైష్ణవిలు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంఈఓ బిక్షపతి, హెచ్ఎం వెంకటేశ్వరరావు, జేవీవీ జిల్లా విద్యా విభాగ కన్వీనర్ బిక్షపతిలు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర నారాయణ విద్యార్థులకు మూఢనమ్మకాల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు.

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

నవతెలంగాణ-సుబేదారి

స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే అని బీసీ డేటికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైరి రవికష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని బీసీ కులాలు, అన్ని బీసీ బీసీల సంఘాల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగణన పూర్తి అయ్యిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, తాళ్ల సంపత్ కుమార్, హరిప్రసాద్, కర్నె రవీందర్, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కులగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి

నవతెలంగాణ-సుబేదారి

సమగ్ర కుల జనగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలని, బిసిలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆల్‌ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం సభ్యులు గొల్లపల్లి వీరాస్వామి, ఒబిసి జాక్ నాయకులు నారాయణగిరి రాజు, వెంకట్రాజ్యం, యాదవ సంఘం నాయకులు సిద్ధిరాజ్ యాదవ్, పెరిక సంఘం నాయకులు వడ్డే రవీందర్, డేవిడ్, రమేష్, నయీమొద్దీన్, కత్తుల కవిత, వీరభద్రయ్య, ముదురుకోల విజయ్ కుమార్, ఆలకుంట్ల రాజమ్మలు బిసి కమీషన్‌కు నివేదించారు.

స్వంత ఖర్చులతో విద్యుత్ లైట్లు ఏర్పాటు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం భీమారంలోని స్మశాన వాటికలో విద్యుత్ సరఫరాలేక, ఎవరైనా మరణిస్తే రాత్రి వేళలో అంతక్రియలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉన్నదన్న సమాచారంతో స్పందించిన కార్పొరేటర్ జక్కుల రజిత గతంలో విద్యుత్ శాఖ తో మాట్లాడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. ఇదే క్రమంలో జిడబ్ల్యూఎంసి నుండి నిధులు మంజూరు కాకున్న ప్రత్యేక చొరవతో రాత్రివేళల్లో సైతం అంత్యక్రియలకు ఇబ్బంది కలగకుండా అధికారులతో మాట్లాడి కొంత మేరకు స్వంత ఖర్చుల తో గురువారం విద్యుత్ స్థంబాలకు విద్యుత్ తీగలతో పాటు ఎల్‌ఈడి బల్బులను ఏర్పాటు చేశారు.

ఆర్‌టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గురువారం తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డికి ఆర్‌టీఐ పరకాల డివిజన్ అధ్యక్షులు నెరెళ్ల అనిల్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. సమాచారహక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట అధ్యక్షుడు చెట్టుపేల్లి విజేందర్, నర్సంపేట యూత్ అధ్యక్షుడు అడ్డ సతీష్ ,ఆత్మకూరు మండల అధ్యక్షులు సుద్దాల అనిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంకటి శ్యామ్ సుందర్ , నిరుకుల్ల అధ్యక్షుడు ఆంకటి రాజ్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన పెట్టుబడిదారీ వ్యవస్థ

నవతెలంగాణ-హసన్‌పర్తి

పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గురువారం హసన్ పర్తి మండల సిపిఐ సమితి సమావేశం నేదునూరి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రె బిక్షపతి, నేదునూరి జ్యోతి, ఆదరి శ్రీనివాస్, మోతే లింగారెడ్డి, మద్దెల ఎల్లేష్, మాలోత్ శంకర్, మునిగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, దోమ రాకేష్, రేణి గుంట్ల రాజయ్య, రేణుకుంట్ల దుర్గాప్రసాద్,షేక్‌బాబు, కొత్తగట్టు శ్యాంసుందర్, నేదునూరి సాంబయ్య, సహామ ధున జ్యోతి, సాంబరాజు యాదవ్, బుచ్చిరెడ్డి, వడ్లూరి సుధాకర్, వెంకటేశ్వర్లు, ఎల్లాపూర్ మాజీసర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఎస్సీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముకేశ్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొని వచ్చి వర్గీకరణ చేస్తామని ప్రకటించి నాలుగు నెలలు గడిచిన ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ పై మాట్లాడకపోవడం మాదిగ జాతిపై ఉన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. డిసెంబర్ 21న హైదరాబాదులో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై చేపడుతున్న ధర్మ యుద్ధ మహాసభకు వేలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్, ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, దేవయ్య, సదయ్య, రవీందర్, సురేందర్, మహేష్,రాజు,సుధాకర్,మోహన్, పరమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపెల్లి శ్రీనివాస్ రావు అన్నారు. హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో గురువారం పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయనతో గ్రామస్తులు గ్రామ సమస్యల గూర్చి తెలిపారు.కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను సిపిఐ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురైనటువంటి అంగడి భూమిని, కలిగిరి బంగ్లా, చేపల కేంద్రాలను ప్రభుత్వం చొరవ తీసుకొని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి, నేదునూరిరాజమౌళి ,అదిరి శ్రీనివాస్ ,మోతే లింగారెడ్డి ,మెట్టు శ్యాంసుందర్ రెడ్డి,మద్దెల ఎల్లేష్ ,మునిగాల బిక్షపతి ,మాలోపు శంకర్ నాయక్ ,కర్రే లక్ష్మణ్ ,దోమ రాకేష్ ,రేణి కుంట్ల దుర్గాప్రసాద్ మధున ,జ్యోతి ,సాంబరాజు యాదవ్ ,బుచ్చిరెడ్డి ,సుధాకర్ ,వెంకటేశ్వర్లు ,రామకష్ణారెడ్డి ,నేదునూరి సాంబయ్య, షేక్ బాబ్,కొత్తగట్టు శ్యాంసుందర్, ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర సదానందం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-సుబేదారి

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ,ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు ,నాలుగు డిఏ లను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా అధ్యక్షులు ఉటుకూరి అశోక్ అధ్యక్షతన ప్రభుత్వ సుబేదారీ ఉన్నత పాఠశాల లో జరిగిన మొదటి వరంగల్ జిల్లా కమిటీ సమావేశం లో భోగేశ్వర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని వినడాలని, రావలసిన నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలన్నారు.

విద్యార్థులు తార్కిక ఆలోచనలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం నాడు ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ బి.సో మయ్య సారధ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం నిర్మల కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికి పండ్ల వేణు మాట్లాడుతూనేటి కాలంలో మన చుట్టూ అనేక అంశాలు మనల్ని మోసగించడానికి తొంగి చూస్తున్నాయని ఈ సమయాల్లో తార్కిక ఆలోచన, వాస్తవాలను గ్రహించడం ద్వార మాత్రమే మనల్ని మనం కాపాడు కోగాలుగుతాము అన్నారు. ఈ కార్యక్రమంలో చెకుముకి మండల కన్వీనర్ బి సోమయ్య, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు వేమారెడ్డి, రాజు, శ్రీదేవి, రామచంద్రరావు, వనజ,చైతన్య, శ్రీనివాస్, పుష్పమ్మ మహేష్, సతీష్, రవీందర్ హాజరయ్యారు.

చెకుముకి పరీక్ష విజయవంతం
శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి.. తహసీల్దార్ డి.సైదులు





నవతెలంగాణ-మరిపెడ

జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా శాస్త్రీయవిద్య విధానాన్ని పెంపొదించాలని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు అన్నారు. గురువారం మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో జరిగిన టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ డి. సైదులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ కుమార్‌తో పాటు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ సంయుక్తంగా ఆవిష్కరించి మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడం కోసం ఎంతో దోహదపడుతుందన్నారు. సమగ్రాభివృద్ధి, శాస్త్రీయ ధృక్పథాన్ని ప్రజలు అలవర్చుకొవాలని, మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాల నిర్మూలనకు ప్రజలందరు కృషి చేయాలన్నారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు బయగాని రాంమోహన్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, శాంతికోసం సైన్స్, దేశం కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదాలతో జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని, ప్రజలలో శాస్త్రీయ ధృక్పధాన్ని పెంపొందిస్తుందన్నారు. .అనంతరం మరిపెడ మండల తహసీల్దార్ సైదులు ఫలితాలు ప్రకటించి విద్యార్థులందరూ ఉత్సాహంగా పరీక్షలో పాల్గొన్నారని మండల స్థాయి వరకు వచ్చారంటే అందరూ కూడా తెలివైన వారేనని, విజేతలుగా జిల్లా స్థాయికి ఎంపికైన వారిని అభినందిస్తూ జిల్లా స్థాయిలో కూడా రాణించాలని కోరారు. గౌరవ అతిధి మండల విద్యాధికారి మాట్లాడుతూ చెకుముకి రాయి లాగా నిద్రావస్థలో ఉన్నటువంటి మెదళ్లను పదునెక్కించడం కోసమే ఇలాంటి పరీక్షలు దోహదపడతాయన్నారు.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్ వివిధ ఉదాహరణలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. మండల స్థాయిలో 20 పాఠశాలలు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం నుండి చిల్లంచర్ల ఉన్నత పాఠశాల, తెలుగు మాధ్యమం నుండి తెలుగు మాధ్యమం నుండి వీరారం ఉన్నత పాఠశాల, రెసిడెన్షియల్ విభాగం నుండి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమం నుండి గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రథమ స్థానం పొంది, జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యాయి. విజేతలకు మాజీ జడ్పీటీసీ శారద రవీందర్‌నాయక్ రూ.5 వేల విలువైన షీల్డ్స్ ను బహుకరించారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో నవంబర్ 28న పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న 120 మందికి ప్రముఖ విద్యావేత్త లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, ప్రిన్సిపాల్ టాగోర్ జూనియర్ కాలేజ్ పార్ట్‌నర్ మెంచు అశోక్ అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త, వార్డ్ మెంబర్, జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు ఊరుగొండ శ్రీనివాస్ కనకదుర్గ ఫంక్షన్ హాల్ వేదిక ను ఇచ్చారు. సహకరించిన వారందరికీ పేరుపేరునా బయగాని రామ్మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చిన మరిపెడ అదనపు ఎస్సై గంద్ర సంతోష్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్, మరిపెడ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ డి.అనంతరావు, సీతారాంపురం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎం.రామచంద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీసాయి సందీపని ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాంచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి నవీన్, చెకుమకి కన్వీనర్ సుభాన్, ట్రెజరర్ లాల్ చంద్, జనార్ధనాచారి, వీరన్న, రాజేశ్వర్ రావు, మంగు, రాజకుమారి, మీడియా కన్వీనర్ వంకాయపాటి తిరుమలరావు, గైడ్ టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ప్రతినెలా టీబీ మందులు ఇవ్వబడును: డాక్టర్ రవి

నవతెలంగాణ- మరిపెడ



ప్రతినెలా టీబీ రోగులకు మందులు ఇవ్వబడుతాయని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి నాయక్ తెలిపారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ క్షయ (టీబీ)వ్యాధి నిర్ధారణ కొరకు రెండు వారాల నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తెమడ (కళ్ళే)45 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబీ నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స, రూ.500 పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 60 మందికి ప్రతి నెలా టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిదంగా మండలంలో టీబీని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా.. ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు..






నవతెలంగాణ- దంతాలపల్లి

మండల కేంద్రంతోపాటు కుమ్మరికుంట్ల గ్రామంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల మహాసభ అధ్యక్షులు గోనెల ఎల్లయ్య, సొసైటీ నాయకులు చిల్ల రామ్‌నారాయణ, చిల్ల మధు, బాధ నరసయ్య, అశోక్, వెంకటయ్య, లక్ష్మయ్య, మట్టపల్లి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్:

ముదిరాజ్‌లు ఆర్థికంగా బలోపేతం కావాలని మండలం లోని గుర్తూర్, చెర్లపాలెం గ్రామాలలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం ఘనంగా జరిపారు. చెర్లపాలెం అధ్యక్షులు సుధాకర్, గుర్తూర్ అధ్యక్షుడు కుమార్‌లు మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలని, ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి కి మార్చాలానన్నారు మత్స్యశాఖకు రూ.3000 కోట్లు కేటాయించాలన్నారు. మత్స్య శాఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాకయ్య, సెక్రటరీ మహేష్ ముదిరాజ్ సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, రవి, నాగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మండల కేంద్రంలో మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భేటీ చెరువు వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా పండుగను టౌన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సొప్పరి శ్రీను జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, టౌన్ అధ్యక్షుడు మాలి ముత్తయ్య, గుండ్రపల్లి దేవేందర్, చెట్టబోయిన భిక్షం, యాకయ్య శ్రీను, నాగరాజ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంత ర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిట్యాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు పులుగుజ్జ శ్రీధర్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దాసరి శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపల పంపిణీ, సబ్సిడీతో పాటు వాహనాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు నారబోయిన రమేష్, గుంటుక వెంకన్న, పాక యాకయ్య, పాక జగదీష్, పులుగుజ్జ వెంకన్న, దాసరి రాములు, చిన్న నారాయణలు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయి.. ఎవరికోసం ధర్నాలు..!
శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజల విశ్వాసాలు కోల్పోయిన ఎవరికోసం ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ నేత శంతన్ రామరాజు ఒక ప్రకటనలో బీఆర్ఎస్ పార్టీని ప్రశ్నించారు. లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ ప్రయత్నాన్ని చైతన్యవంతులైన ఇక్కడి ప్రజలు తిప్పికొట్టారన్నారు. పదేళ్ల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి, జైల్లో పెట్టిన మీరు ధర్నాలు, రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీలో ప్రజల పట్ల చిత్తశుద్ధి నశించి గతంలో చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకే ధర్నా కార్యక్రమం అని ఎద్దేవా చేశారు.

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలి
మండల విద్యాధికారి బుధారపు శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర:

తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల బోధన తీరును ఎంఈవో పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో అర్థమయ్యే రీతిలో ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను బోధించాలన్నారు. బోధనోపకరణాలతో పాఠ్యాంశాల బోధన సులభతరం అవుతుందని, ఉపాధ్యాయులు విధిగా బోధన సామాగ్రిని వినియోగించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చెకుముకి పోటీలు

నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలో చెకుముకి మండల స్థాయి పోటీ పరీక్షలు గురువారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి బాలాజీ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వహీద్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. మండలంలోని నేరడ, మోదుగులగూడెం, పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కురవి మండల ప్రధాన కార్యదర్శి వెంపటి విజయ్‌రాజ్, బీవీవీ ప్రసాద్, వీరన్న, శ్రీరాములు, ప్రభాకర్, సుధాకర్, కళావతి, మాంజీ తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకత వెలికి తీసేందుకే చెకుముకి పోటీలు

నవతెలంగాణ- మహబూబాబాద్

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు చెకుముకి పోటీల సంబరాలు తోడ్పడుతాయని ఎంఈఓ వెంకటేశ్వర్లు, మల్యాల గ్రామ సైంటిస్ట్ ప్రశాంత్‌లు అన్నారు. గురువారం మహబూబాబాద్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలను మండల అధ్యక్షులు బండి నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలలో అన్ని విభాగాలలో కలిపి 33 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, ఎస్.వెంకటేశ్వరరావు, మల్యాల గ్రామ కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ ప్రశాంత్‌లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకిముకి పరీక్షలు ఉపయోగపడతాయని, ఈ అవకాశం కల్పించిన జనవిజ్ఞాన వేదిక అభినందనీయులన్నారు. నాలుగు విభాగాలలో మొదటి స్థానంలో నిలిచిన పాఠశాలలను ఈ నెల 28న జరిగే జిల్లా చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపిక చేశారు. ఆ నాలుగు విభాగాలలో ఎంపికైన పాఠశాలల వివరాలు ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కంబాలపల్లి 2వ విభాగం, ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ముత్యాలమ్మ గూడెం, 3వ విభాగం ప్రైవేటు పాఠశాలల ఇంగ్లీష్ మీడియంలో మహర్షి విద్యాలయ మహబూబాబాద్ 4వ విభాగము, గురుకుల పాఠశాలలలో మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈకార్యక్రమంలో గౌరవ అతిథులుగా వేదిక పాఠశాల హెచ్ఎం వీరన్న హాజరయ్యి విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్స్‌ను అందించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సునీత, మండల చెక్కుముకి కన్వీనర్ చంద్రశేఖర్, కోశాధికారి వీరభద్రం, మండల సమతా కన్వీనర్ ఎ.భాగ్యమ్మ, జిల్లా బాధ్యులు అధ్యక్ష, కార్యదర్శులు సాహితీ శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సునీత రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఎర్రంరెడ్డి ఉమాదేవి, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల అధ్యాపకులు హరికిషన్, గైడ్ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల అభిరుచిని కలిగించడానికి చెకుముకి టాలెంట్ టెస్టులు



నవతెలంగాణ-బయ్యారం:

సైన్స్ పట్ల అభిరుచిని కలిగించడానికి చెక్‌ముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ దేవేంద్రచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జేవీవీ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవేంద్రాచారి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. పెరిగిన విజ్ఞాన ఫలితాలను కోట్లాది మంది ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మెజార్టీ ప్రజలు మూఢనమ్మకాలతో సతమతమవుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భిక్షం, సైన్స్ టీచర్లు సుధాకర్, సునీత, గోవర్ధన్, సాధ్విమణి, రత్న, వీరన్న కవిత, భద్రు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ థృక్పథాన్నిపెంపొందించుకోవాలి
మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ను గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి హాజరై టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈటెస్ట్‌కు మండలంలోని 12 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు హాజరై విజయవంతం చేశాయి. ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి పెనుగొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.యశ్వంత్‌సాయి, ఐ.భరత్, ఎం.రణ సాత్విక్‌లు, తెలుగు మీడియం విభాగం నుండి కల్వల ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.నందిని, ఎ.రక్షిత, బి.సింధులు, రెసిడెన్షియల్ పాఠశాల విభాగం నుండి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కేసముద్రం విద్యార్థులు బి.వశిష్ఠ, బి.తేజస్విని, కె.దివ్యలు, ప్రయివేటు పాఠశాలల విభాగం నుండి (వివేకవర్థిని పాఠశాల విద్యార్థులు సయ్యద్ అర్షియా, బిఓం సాయి, ఎస్.లోకేష్‌లు ప్రథమ స్థానం సంపాదించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి (కాలేరు యాదగిరి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ప్రారదోలాడానికి కృషి చేస్తున్నదని, టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ థృక్పధం పెంచుకోవడానికి అవకాశం కలుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల అవహగాహన పెంపొందించుకొని భావిభారత శాస్త్రవేత్తలుగా మారాలన్నారు. ఈకార్యక్రమంలో స్టేషన్ హై స్కూల్ ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, మండల శాఖ గౌరవ అధ్యక్షులు గనే యాదగిరి, కోశాధికారి జి.మోహనకృష్ణ, చెకుముకి జిల్లా కన్వీనర్ ఎ.సురేష్, మండల కన్వీనర్ ఎన్.నర్సింహ రాజు, మండల ఉపాధ్యక్షులు బి.విజయ్‌చందర్, వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు ఆర్.యాకయ్య బి.ఉమారాణి, ఎం.శ్రీనివాస్, డి.విజయ్‌చందర్, ఇ.శ్రీనివాస్, టి.వినోద్‌రాజు జి.మురళి, జె.సోమయ్య, జి.శ్రీనివాస్, డి.రాధిక, జె.భవానిలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రతిభ ను గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-గార్ల:

పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో మంకిడి వీరభద్రరావు తెలిపారు. స్దానిక బాలికల ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మండల స్దాయిలో చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలలో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీక్షల పట్ల భయం పోతుందని చెప్పారు. టాలెంట్ టెస్ట్ లో 15 ఉన్నత పాఠశాల నుండి తెలుగు, ఇంగ్లీష్ మీడియం విభాగంలో 8, 9, 10 తరగతులకు చెందిన 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి పరీక్షలో 4 టీంలు జిల్లా స్థాయిలో ఈ నెల 28న జరిగే పరీక్షకు ఎంపికై నట్లు జేవీవీ మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్‌కుమార్ తెలిపారు. తెలుగు మీడియం విభాగంలో పోచారం ఉన్నత పాఠశాల, ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాయని, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో నిర్మల హై స్కూల్ ప్రథమ స్థానంలో, రెసిడెన్షియల్ విభాగంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఈకార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు మాళోతు శివ, వీరు, ఎం.రామచంద్రు, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ జబ్బా వీరస్వామి, ఎడ్ల అప్పయ్య, మంగయ్య, షరీఫ్, హరి, దేవేందర్‌రెడ్డి, రవి, రాజశేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

వృద్ధులకు దుప్పట్లు స్వెటర్లు పంపిణీ..



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టెవాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపురం గ్రామంలోని ఆదివాసి గిరిజనులకు 23 కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్లను గురువారం పంపిణీ చేశారు.త రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వర ప్రసాద్, కోశాధికారి మాధవపెద్ది వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గొర్రె వెంకన్న, సభ్యుడు కట్ల వెంకన్న, ప్రభుత్వ టీచర్ వెనక ప్రభాకర్‌లు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆదివాసీ మారుమూల గ్రామం దొరవారి తిమ్మాపురం గ్రామానికి అన్ని సౌకర్యాలను, నిత్యావసర వస్తువులను గతంలో అందచేశారని, ఇప్పుడు చలి తీవ్రత అధికంగా ఉండడంతో వృద్దులకు స్వెటర్లు, దుప్పట్లు, టార్పెండ్లు అందచేయడం తమకు సంతోషాన్నిచ్చిందన్నారు.

నారంరెడ్డి వెంకట్ రెడ్డికి మాతృ వియోగం..
పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారంరెడ్డి. వెంకట్‌రెడ్డి తల్లి అనసూర్యమ్మ గురువారం పరమపదించారు. విషయం తెలిసిన వెంటనే డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, భౌతికగాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు . వారి వెంట మాజీ జిన్నా భిక్షం, ఉప సర్పంచ్ బోడ రమేష్, బోడ వీరన్న, లింగన్న, తదితరులు ఉన్నారు.

చెకుముఖి సైన్సు సంబురాల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మహబూబాబాద్

చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రథమ బహుమతి గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మల్లిరెడ్డి సుధా అర్జున్‌రెడ్డి అభినందించారు. గురువారం తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల, మహబూబాబాద్ లో నిర్వహించిన చెకుముఖి సైన్సు సంబురాలు-2024 టాలెంట్ టెస్ట్ లో స్థానిక మహర్షి పాఠశాల విద్యార్థులు టి.అన్విత (10వ తరగతి), బి.సాయి చరణ్ తేజ (9వ తరగతి), ఎస్కే యూనిస్ (8వ తరగతి) మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ విద్యార్థులకు ప్రశంసా పత్రం, సమాజంలో మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించే పుస్తకాన్ని జన విజ్ఞాన వేదిక కమిటీ అందజేశారు. ఈవిద్యార్థులకు మళ్ళీ ఈనెల 29న జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన విద్యార్థులను, మహర్షి పాఠశాల కరెస్పాండెంట్ సుధాఅర్జున్ రెడ్డి , ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

రేకులతండాలో హెల్త్‌క్యాంపు..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

సముద్రం మండలం ధనసరి గ్రామ పంచాయతీ పరిధిలోని రేకుల తండాలో జిల్లా ప్రధాన ఆస్పత్రి నుండి సంపూర్ణ సురక్ష కేంద్రం, ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి.రమేష్ తెలిపారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు హెచ్ఐవీ, ఆర్‌పీఆర్, హైపటైటిస్ బీపీ, షుగర్, టీబీ సాధారణ పరీక్షలు హెల్త్ క్యాంపులో నిర్వహించారు. అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, కోమలత, రజిత,ఆశ వర్కర్ శిరీష మానస, రమ, సరోజ , సర్వోదయ సంస్థ ప్రతినిధులు కారోబార్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్



చెక్‌ముకి సైన్స్ పోటీల్లో జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముక సైన్స్ సంబరాలను నిర్వహించి మండల స్థాయి చెక్‌ముకి సైన్స్ పరీక్షలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలన శక్తి, పరిశోధనలపై ఇష్టాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంతో చెక్‌ముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మండల స్థాయిలో పరీక్ష నిర్వహించగా ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని చెక్కిముకి సైన్స్ సంబరాల నల్లబెల్లి మండల కన్వీనర్ శ్రీరామ సంతోష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపురంకు చెందిన ఎస్.విశాల్, ఎం.యశ్వంత్, ఎండి అనీఫ్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుండి కె.నవ్య శ్రీ, ఎస్.నవ్యశ్రీ, పి.హర్షిత, కేబీఎస్ పాఠశాల నుండి బి.చరణ్, పి.సుచన్, జి.సంహితులు, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎ.పద్మజ, ఉపాధ్యాయులు కుమారస్వామి, అన్నాదేవి, బుచ్చన్న, శోభారాణి, శంకరయ్య, సుల్తానా, పాఠశాల శాశ్వతదాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
కార్మిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటసాయిలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కార్మిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకట సాయిలు అన్నారు, గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు రూ.15వేలు ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ.2500 ఇస్తానని నేటికి హామీ నెరవేర్చలేదన్నారు. కుటుంబ సమగ్ర సర్వే తర్వాత నిరుపేదలకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, తెలంగాణ కార్మిక సమాఖ్య తరఫున డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే గుర్తించి ఇవ్వాలని, తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకట సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండ్ర వెంకన్న, జనగాం జిల్లా అధ్యక్షులు కలకోటి భాస్కర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల సుధాకంలు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఫణి కుమార్ ఎన్నిక

నవతెలంగాణ -చెన్నారావుపేట



గెజిటెడ్ అధికారుల సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని టీజీవో భవన్‌లో జరిగిన ఎన్నికలలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. మూడవసారి ఏకగ్రీవంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల తహసిల్దార్ ఫణికుమార్ కు తెలంగాణ గెజిటెడ్ జిల్లా అధికారులు, తోటి రెవెన్యూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.